జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



రామోజీ యాదిలో.. 9లో

## వేధింపులకు రాజీపడని మీడియా

# శిఖరం రామోజీ



- వ్యాపార రంగంలోనూ ప్రజాహితం చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు
- విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధుడు
- తెలుగు జాతి వెలుగు, స్ఫూర్తి రామోజీకి భారతరత్న ఇవ్వాలి
- వేధింపులకు, బెదిరింపులకు భయపడకుండా మీడియాను నడిపారు
- అమరావతిలో ఒక రహదారికి రామోజీ మార్గం అని, విశాఖలో చిత్రనగరికి రామోజీ పేరు పెడతాం
- రామోజీరావు సంస్మరణ సభలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- అమరావతి రాజధాని నిర్మాణానికి రూ.10 కోట్ల విరాళం అందించిన రామోజీ కుటుంబ సభ్యులు

కానూరు/అమరావతి,మహానాడు: వ్యాపార రంగంలోనూ ప్రజాహితాన్ని చూసిన ఏకైక వ్యక్తి రామోజీరావు అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనియాడారు. సమాజం కోసం ఆలోచించి వ్యాపార, సినీ, సేవా, పత్రికా రంగంలో రామోజీరావు తనకుతానే సాటిగా నిలిచారన్నారు. విలువలతో పత్రికను నడిపిన అక్షర యోధులు రామోజీరావు అని అన్నారు.

కానురులోని అనుమోలు గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రామోజీరావు సంస్మరణ సభకు తన సతీమణి భువనేశ్వరితో కలిసి సీఎం చంద్రబాబు గురువారం హాజరయ్యారు. సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రామోజీరావు ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన రామోజీరావు చిత్రపటానికి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... "ఈ సమాజానికి ఎంతో మేలు చేసిన రామోజీరావుకు ఏ విధంగా కృతజ్ఞత చెప్పగలుగుతామనడానికి నివాళులర్పించడమే మార్గం. ఆయనలోని స్ఫూర్తిని మనమంతా గుర్తుపెట్టుకుని భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనపై ఉంది. సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన వ్యక్తిగా ఏ విధంగా ఎదుగుతారనడానికి రామోజీ ఒక ఉదాహరణ.

ఒకే ఒక ఎన్టీఆర్ ఉంటారు...ఒకే ఒక రామోజీరావు ఉంటారు. ఆ ఇద్దరినీ జీవితంలో ఎవరూ అధికమించలేరు. రామోజీ అసాధారాణ శక్తి...వ్యక్తి కాదు..ఒక వ్యవస్థ. రామోజీరావు వ్యవస్థలను నిర్మించారు. ఆయన ఏ రంగాన్ని తీసుకున్నా నెంబర్-1గా నిలబెట్టారు. ఏం చేపట్టినా ఉన్నత స్థాయిలో ఆలోచించారు. పద్ధతి ప్రకారం నిజాయితీగా పని చేశారు. ప్రజాస్వామ్యం కోసం యోధునిలా పోరాటం చేశారు. మీడియా రంగంలో చేసిన కృషికి అనేక అవార్డులు వచ్చాయి. కేంద్రం కూడా పద్మవిభూషణ్ ఇచ్చి గౌరవించింది. రామోజీ సమాజానికి చేసిన సేవకు ఆ అవార్డులు వచ్చాయి." అని సీఎం చంద్రబాబు అన్నారు.




### విశ్వసనీయతకు మారుపేరు రామోజీ

"1962లో మార్గదర్శి చిట్ ఫండ్ స్థాపించారు. అంతక ముందు... తర్వాత అనేక చిట్ ఫండ్ సంస్థలు వచ్చాయి. కానీ మార్గదర్శి నేటికీ మార్గదర్శిగానే ఉంది. గత ప్రభుత్వాలు మార్గదర్శిపై ఎన్ని కుట్రలు చేసినా ఆ సంస్థపై ఉన్న నమ్మకాన్ని పోగొట్టలేకపోయారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా మార్గదర్శిలో పెట్టుబడి పెట్టిన వారు ఆయనతో ఉన్నారంటే అది రామోజీ పట్ల ఉన్న విశ్వాసం, విశ్వసనీయత. 1969లో అన్నదాత మ్యాగ్ జైన్ తెచ్చి రైతులకు ఎనలేని సేవలు చేశారు.

1974 ఆగస్టు 10న ఈనాడు దినపత్రికను విశాఖలో స్థాపించారు. 5 దశాబ్దాలుగా ఈనాడు పత్రిక ప్రజాచైతన్యం కోసం పని చేస్తోంది. 22 జిల్లా ఎడిషన్లు ప్రవేశపెట్టి వినూత్న మైన ఆలోచనతో ప్రజాసమస్యలను ఎండగట్టారు. రాజకీయాల్లో ఉన్న మేము ప్రతిపక్షంలో ఉంటే ప్రజల సమస్యలపైన పోరాటం చేస్తాం... అధికారంలో ఉంటే సమస్యలు పరిష్కారం చేస్తాం.

కానీ రామోజీ పత్రికా రంగంలో ఉండి ప్రజాసమస్యలుపై నిరంతరం పోరాడారు. 40 ఏళ్లుగా ఈనాడు నెంబర్-1గా ఉందంటే దాని వెనక రామోజీ కార్యదీక్షత, కృషి ఉన్నాయి. కొన్ని వందల మంది జర్నలిస్టులును, నటీనటులను, గాయకులను, కళాకారులను తయారు చేశారు. ఎలక్ట్రానిక్ మీడియాలో ఒకేసారి 7 ఛానెల్స్ పెట్టి జయప్రదం చేశారు." అని సీఎం మిగతా..2లో

## తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యంగా...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన
- నలుగురు కేంద్ర మంత్రులతో భేటీ
- జాతీయ రహదారులు, వైద్యారోగ్య, గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సమస్యల పరిష్కారంపై దృష్టి..
- లోక్‌సభలో తెలంగాణ ఎంపీల ప్రమాణస్వీకారానికి హాజరు
- సమాఖ్య స్ఫూర్తిని చాటుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



న్యూఢిల్లీ, మహానాడు: దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిగతా..2లో

## నీరబ్‌కు మరో 6 నెలల పదవీకాలం పొడిగింపు

- కేంద్రం ఉత్తర్వులు



న్యూఢిల్లీ, మహానాడు: ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సర్వీసును మరో ఆరు నెలల పాటు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూలై 1వ తేదీ నుంచి 2024 డిసెంబరు 31 వరకూ ఆయన సర్వీసును పొడిగిస్తున్నట్లుగా కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వుల్లో పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు సీఎస్ నీరబ్ కుమార్ సర్వీసును పొడిగిస్తున్నట్లుగా డీవోపీటీ ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. వాస్తవానికి ఆయన జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ చేయాల్సి ఉంది.



## తాకట్టులో విశాఖ సీపీ కార్యాలయం

- హోంమంత్రి సంచలన వ్యాఖ్య

విశాఖ, మహానాడు: విశాఖలోని సీపీ కార్యాలయం తాకట్టులో ఉందని హోంమంత్రి అనిత వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలు ఛిన్నాభిన్నం అయ్యాయని అనిత అన్నారు. సీపీ ఆఫీస్‌కి నోటీసు అంటిస్తే కమిషనర్ ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా ఎన్ని ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టులో ఉన్నాయో తెలుసుకోవాల్సి ఉందన్నారు. ఇలాంటి పరిస్థితులను చక్కబెట్టాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉందని ఆమె పేర్కొన్నారు.

## తొందరపడి ముందే

# కూస్తున్న తమ్ముళ్లు


- ఇసుక అమ్మకాల్లో తమ్ముళ్ల దూకుడు
- వైసీపీ నేతలు దాచిన ఇసుక డంపులపై తమ్ముళ్ల కన్ను
- ఆరునెలల వరకూ ఢోకాలేని ఇసుక ఆదాయం
- బాబు ఆదేశాలు బేఖాతర్
- చెడ్డపేరు తీసుకురావద్దన్న చంద్రబాబు
- అయినా ఆకలితో పట్టించుకోని తమ్ముళ్లు
- నెల్లూరులో 3 కోట్లకు ఇసుక అమ్మేసుకున్న ఓ రెడ్డిగారు
- లారీ ఓనర్లకు ఖరీదై కట్టేసిన ఆ రాష్ట్ర ప్రముఖుడు
- ఇటీవలే కీలక పదవి దక్కించుకున్న ఆ నేత
- రావులపాలెం, కొవ్వూరు, నిడదవోలులో ఇసుక అమ్మకాలు
- రాంభొట్లపాలెంలో జనసేన-టీడీపీ నేతల ప్రొక్లెయినర్ల యుద్ధం
- పోటాపోటీగా మట్టి తవ్వకాలు
- ఆకలితో పార్టీని అప్రతిష్ఠపాలు చేస్తున్న తెలుగుతమ్ముళ్లు
- చర్యల కొరడా ఝుళిపించకపోతే నష్టమేనంటున్న పార్టీ వర్గాలు
- ఉచిత ఇసుక పాలసీ ప్రకటనే దీనికి పరిష్కారమంటున్న నేతలు




(మార్తి సుబ్రహ్మణ్యం)

'గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను మీరూ చేయవద్దు. గత ప్రభుత్వానికి- మన ప్రభుత్వానికి మార్పు ఏమిటన్నది ప్రజలు గమనించాలి. మీరు ఎలాంటి తప్పులు చేసినా దానిని భూతద్దంలో చూపేందుకు జగన్ సాక్షి మీడియా సిద్ధంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే పనులు చేయకండి"


– ఇది పార్టీ ప్రతిష్ఠను కాపాడాలంటూ కుప్పం సహా, మరికొన్ని వేదికలపై టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు పార్టీ నేతలకు చేసిన సూచన. కానీ.. తమ్ముళ్ల ఆకలి ముందు, అధినేత హెచ్చరికలు వినిపించకుండా పోతున్నాయి. స్వయంగా రాష్ట్రంలో కీలక పదవి పొందిన నెల్లూరు రెడ్డిగారే దానిని ధిక్కరించిన వైనం. ఆయనొక్కడే కాదు. రావులపాలెం, కొవ్వూరు, నిడదవోలులో తమ్ముళ్లు ఐదేళ్ల ఆకలితో ఇసుకను మింగేసే బరితెగింపు వైనం పార్టీని ప్రజల్లో అప్రతిష్ఠపాలు చేస్తోంది. మిగతా..2లో




విశ్వసనీయతకు విశ్వరూపం రామోజీరావు 3లో




రేవంత్ గాలి మాటలు మాట్లాడటం సరికాదు 3లో




జూలై 1న ఇంటి వద్దే ఫించన్ల పంపిణీ 3లో



పాపం.. పుంగనూరు పెద్దిరెడ్డి! 3లో





ఏయూ రెడ్డిగారికి.. బాబు సీఎం కాదట! 4లో



బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు? 5లో



మహిళా ఉద్యోగులపై రాజకీయ పెత్తనం తగదు 5లో



గద్దె మీద కూర్చుండబెట్టే రోజుత్వరలోనే వస్తుంది 6లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
2
డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 28, జూన్ 2024

# తొందరపడి ముందే కూస్తున్న తమ్ముళ్లు

(మొదటిపేజీ తరువాయి..)

గత ఐదేళ్ల జగన్‌రెడ్డి విధ్వంస పాలనలో వైకాపేయులు ఇసుక రీచ్‌లు పిండేసుకున్నారు. మట్టిని పెళ్లగించి కోట్లు సంపాదించారు. సోషల్‌మీడియా పుణ్యాన, వారి బరితెగింపు జనంలోకి వెళ్లింది. ఫలితంగా ఆ అక్రమార్కుల పాలనకు ప్రజలు సమాధి కట్టారు. తమకూ అలాంటి పరిస్థితి రాకూడదన్నదే, టీడీపీ అధినేత-సీఎం చంద్రబాబునాయుడు తపన. అడ్డగోలు-అరాచాలకు పాల్పడవద్దని, జగన్‌రెడ్డి పాలన-తమ పాలనకు తేడా చూపించాలన్నది ఆయన తాపత్రయం.

కానీ తమ్ముళ్ల ఆకలి ఆయన తపనను పట్టించుకోవడం లేదు. ఆయన ఆవేదనను లెక్కచేయడంలేదు. ఐదేళ్లు అధికారంలో లేని ఆకలిని, 'వీలైనంత త్వరగా తీర్చుకోవాలన్న'దే వారి ఆశయం. ఆ తొందరలో వారు పార్టీని పణంగా పెడుతున్నారు. వైసీపీ-టీడీపీ ఒకటేనని చాటేందుకు, తమవంతు కృషి చేస్తున్నారు. ఇందులో వైసీపీ నుంచి టీడీపీలో చేరి, ఉన్నత పదవులు చేపట్టిన 'నెల్లూరు మహానుభావులూ' ఉండటమే విభ్రాంతికర వాస్తవం.

నెల్లూరు మర్రిపాడు యార్డులో దాదాపు రెండున్నర లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలు ఉన్నాయి. అందులో లక్షన్నర టన్నుల మెట్రిక్ టన్నుల ఇసుకను... రాష్ట్ర స్థాయిలో ఉన్నత



పదవిలో ఉన్న ఓ ప్రముఖుడు, 'కేవలం 3 కోట్ల రూపాయలకు మాత్రమే', లారీ ఓనర్స్‌కు అమ్మేశారన్న ప్రచారం జిల్లాలో గుప్పుమంటోంది. అది ఒక సామాజికవర్గం చేతుల్లో ఉండటంతో, ఎవరూ ఫిర్యాదు చేసే సాహసం చేయలేక పోతున్నారట.

ఆత్మకూరులోని 7 ఇసుక రీచ్‌లను కూడా తవ్వేశారన్న ప్రచారం పార్టీ వర్గాల్లో జరుగుతోంది. ఇప్పుడు నెల్లూరు, రూరల్ నియోజక వర్గాల్లో ఇసుక మొత్తాన్ని ఊడ్చేశారన్నది నెల్లూరు జిల్లాలో జరుగు తున్న చర్చ. పోనీ.. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో ఉన్నత స్థాయికి ఎదిగిన ఆ ప్రముఖుడికి, ఎన్నికల్లో ఏమైనా అప్పులయ్యాయా అంటే.. అసలు పార్టీ ఇచ్చిన డబ్బులే ఖర్చుచేయలేదన్నది మరో చర్చ.

ఇక పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు, నిడదవోలుబీ తూర్పు గోదావరి జిల్లాలోని రావులపాలెం, రాజమండ్రిలోనూ ఇసుకను తమ్ముళ్లు అమ్ముకుంటున్నారన్న ఆరోపణలు పార్టీ వర్గాల్లోనే వినిపిస్తున్నాయి. దానికి సంబంధించిన వాటాలపై కూడా, రకరకాల చర్చలు జరుగుతున్నాయి. విచిత్రంగా జనసేన మంత్రికి దీనిపై ఆ పార్టీ కార్యకర్తలు ఫిర్యాదు చేస్తే, సదరు మంత్రి 'తనకు తెలియకుండా ఎలా జరుగుతుంద'ని నోరెళ్లబెట్టారట.

బాపట్ల జిల్లాలో టీడీపీ ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు, మట్టి తవ్వకాలు తలనొప్పిగా మారాయన్న చర్చ జరుగుతోంది. ఆయన నియోజకవర్గంలోని రాంభొట్లవారిపాలెం గ్రామం సమీపంలో జనసేన-టీడీపీ నేతలు.. మట్టి తవ్వకాల కోసం పోటాపోటీగా ప్రొక్లెయినర్లు తీసుకురావడం వివాదం సృష్టించింది. దానితో రంగంలోకి దిగిన నక్కా, వారంరోజుల వరకూ ఎవరూ తొందరపడవద్దని, ఆలోగా తాను నిర్ణయం తీసుకుంటానని చెప్పి సర్దుబాటు చేసినట్లు జిల్లాలో బాహాటంగానే ప్రచారం జరుగుతోంది.

కాగా.. ఎన్నికల ముందు వైసీపీ నేతలు ముందుచూపుతో, రాష్ట్రవ్యాప్తంగా ఇసుకను తమ పొలాల్లో డంప్ చేసుకున్నారు. ఒక సమాచారం ప్రకారం.. అవన్నీ దాదాపు ఆరునెలలు డెలివరీ చేయవచ్చంటున్నారు. ఇప్పుడు టీడీపీ నేతలు వాటిపై కన్నేసి, స్థానిక అధికారుల సహకారంతో, అందినకాడికి అమ్ముకుంటున్నారన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. వీటి అమ్మకాల బాధ్యతను లారీ ఓనర్లకు అప్పగిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్నుయి.

అయితే ఇవన్నీ రహస్యంగా జరుగుతున్న వ్యవహారాలు కాకపోవడమే ప్రస్తావనార్హం. సోషల్‌మీడియాలో పాటు, స్థానికంగా ఉండే యూట్యూబ్ చానెళ్లలో.. వీడియో-ఫొటోలతో సహా కనిపిస్తున్న దృశ్యాలే కావడం విశేషం. ఇసుక-మట్టి తవ్వకాలపై కొన్ని చోట్ల, జనసేన-బీజేపీ నేతలతో విబేధాలు తలెత్తుతున్న వైనం కాస్తా సోషల్‌మీడియాకు చేరేందుకు కారణమవుతోంది.

తాజా పరిణామాలపై.. పార్టీ కోసమే పనిచేసే నిఖార్సైన టీడీపీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోషల్‌మీడియాలో ఇసుక-మట్టి తవ్వకాలకు సంబంధించి, వీడియో-ఫొటోలతో సహా వస్తున్న ఇలాంటి వార్తల వల్ల, పార్టీ ప్రతిష్ఠ దెబ్బతింటుందన్నది వారి ఆందోళన-ఆవేదనగా కనిపిస్తోంది. ఐదేళ్లు అధికారంలో లేకపోవడం వల్ల, స్థానిక నేతలు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నప్పటికీ.. దాని ఫలితాలు మాత్రం పార్టీనే అనుభవించాల్సి వస్తోందని వాపోతున్నారు. ఐదేళ్లలో పెట్టిన పెట్టుబడికి చక్రవడ్డీతో సంపాదించాలన్న అత్యుత్సాహం పార్టీకి నష్టం కలిగిస్తోందంటున్నారు.

ఐదేళ్లు తాము పార్టీ కోసం లక్షలు ఖర్చు చేశామన్న సాకుతో ఇలాంటి చర్యలకు పాల్పడితే.. ఇక వైసీపీకి-తమకు ఏం తేడా ఉంటుందని పార్టీ శ్రేణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పార్టీ నాయకత్వం సీరియస్‌గా ఆలోచించి, కఠిన నిర్ణయం తీసుకోకపోతే.. చంద్రబాబు-లోకేష్ ఐదేళ్లు పడ్డ కష్టం అంతా, 'ఇసుకలో పోసిన పన్నీరు' అవుతుందని హెచ్చరిస్తున్నారు. వైసీపీ ప్రభుత్వం ఏ కారణాలతో ప్రజావ్యతిరేకతకు కారణమయిందన్న వాస్తవాన్ని నియోజకవర్గ స్థాయి టీడీపీ నేతలు విస్మరిస్తున్నారని పార్టీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

'మా జిల్లాకు చెందిన ఓ ప్రముఖుడు మర్రిపాడు యార్డులో ఇసుకను లారీ ఓనర్లకు మూడు కోట్లకు అమ్ముకున్నారన్న సంగతి అందరికీ తెలిసిపోయింది. ఆయనకు పార్టీ ఏం తక్కువ చేసింది? మొదటినుంచీ పార్టీలో ఉన్న సీనియర్లను కూడా కాదని, ఇతర పార్టీ నుంచి వచ్చినా అందలం ఎక్కించింది. ఇలాంటి పనుల వల్ల పార్టీ జిల్లాలో ఎంత నష్టపోతుంది? మేం పోలింగ్‌గు ముందు వరకూ వైసీపీ మీద ఇసుక అమ్ముకుంటున్నారని ఆరోపించాం. ఇప్పుడు మా పార్టీ వాళ్లూ అదే పనిచేస్తే, మేం ముఖం ఎక్కడ పెట్టుకోవాలి" అని ఓ టీడీపీ సీనియర్ నేత ప్రశ్నించారు.

ఇదిలాఉండగా.. సాధ్యమైనంత త్వరగా ఇసుక పాలసీని ప్రకటిస్తే, ఇలాంటి అరాచకాలకు తెరపడి పార్టీ ప్రతిష్ఠ నిలబడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇసుక ఉచితంగా ఇస్తున్నట్లు ప్రకటించడం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమంటున్నారు. అది కూడా డంపులు, యార్డుల్లో ఇసుక అందుబాటులో ఉన్నప్పుడే ప్రకటించడం ఉత్తమమని సూచిస్తున్నారు.

# తెలుగు కేంద్రమంత్రులకు దత్తాత్రేయ విందు

- తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేయండి
- కేంద్రమంత్రులకు బండారు పిలుపు



**డిల్లీ,మహానాడు:** ఎంపీలుగా ఎన్నికయి, కేంద్రమంత్రులుగా పదవీబాధ్యతలు స్వీకరించిన తెలుగు ఎంపీలను హరియాణా గవర్నర్ బండారు దత్తాత్రేయ సన్మానించారు. తన ఆహ్వానం మేరకు ఢిల్లీలోని హరియాణా భవన్‌కు విందుకు హాజరైన కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, రామ్మోహన్, శ్రీనివాసవర్మను దత్తాత్రేయ సత్కరించారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఇతోధికంగా పనిచేసి, రెండు రాష్ట్రాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు.

# తెలంగాణ ప్రయోజనాలే ప్రాధాన్యంగా...

(మొదటిపేజీ తరువాయి..)

నడుంబిగించారు. ఈ క్రమంలోనే తెలంగాణ ప్రయోజనాల సాధనే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. గడిచిన నాలుగు రోజుల్లో నలుగురు కేంద్ర మంత్రులతో సమావేశం కావడంతో పాటు తెలంగాణ నుంచి ఎంపీకైన లోక్‌సభ సభ్యుల ప్రమాణ స్వీకారానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు.

కేంద్రంలో కాంగ్రెస్‌కు వైరి పక్షమైన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కొలువుదీరినప్పటికీ, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యంగా సమాఖ్య స్ఫూర్తిని అనుసరించి కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కలుస్తున్నారు. హైదరాబాద్‌లో రక్షణ భూముల బదలాయింపు, రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణ, ఇళ్ల నిర్మాణం, నగరాల్లోని పెండింగ్ పనుల పూర్తి, వైద్యారోగ్య శాఖ బకాయిల మంజూరు విషయమై కేంద్ర మంత్రులతో సమావేశమై వాటి పరిష్కారానికి ప్రయత్నిస్తున్నారు.

### రాజధాని ప్రగతిపై...

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగర సమగ్రాభివృద్ధిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిసారించారు. ఈక్రమంలోనే హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, మౌలిక వసతుల కల్పనకు అవసరమైన రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో తొలిరోజైన సోమవారం ముఖ్యమంత్రి రక్షణ శాఖ మంత్రిని కలిశారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్లలోనే రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగరంలో ఎలివేటెడ్ కారిడార్లకు అవసరమైన రక్షణ శాఖ భూముల బదలాయించాలని కోరారు.

నాడు ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ మంత్రి పలు ప్రాంతాల్లో భూముల బదలాయింపునకు అంగీకరించడంతో నగరంలో పలు ఎలివేటెడ్ కారిడర్ల నిర్మాణానికి మార్గం సుగమమైంది. ఆ కారిడార్లకు ముఖ్యమంత్రి ఇప్పటికే శంకుస్థాపన చేశారు. ప్రస్తుత పర్యటనలో రక్షణ శాఖ పరిధిలోని మరో 2,450ఎకరాల భూముల బదలాయింపు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరారు. ఆ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ అయితే నగరంలో పలు ప్రాంతాల్లో రహదారుల విస్తరణతో పాటు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ఆటంకాలు తొలగిపోతాయి.

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను నెరవేర్చడమే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టినట్లు కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన (పట్టణ)-పీఎంఏవై (యూ) కింద కేంద్రం ఇళ్లను మంజూరు చేస్తున్నందున, తెలంగాణకు 2.70 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. పీఎంఏవై (యూ) కింద గ్రాంటుగా తెలంగాణకు రావల్సిన రూ.784,88 కోట్ల బకాయిలు విడుదల చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### మూసీ రివర్ ఫ్రంట్... మెట్రో రైలు..

హైదరాబాద్ నగరానికి ఒకనాడు జీవనాడిగా ఉన్న మూసీ నది ప్రస్తుతం మురికి కూపంగా మారిపోయింది. మూసీ కాలుష్యంతో నగరంతో పాటు ఉమ్మడి నల్గొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మూసీ రివర్ ఫ్రంట్‌కు కృతనిశ్చయంతో ఉన్నారు. ఇప్పటికే లండన్‌లో థేమ్స్ నది రివర్ ఫ్రంట్‌ను పరిశీలించారు.

మూసీని ప్రక్షాళన చేయడంతో పాటు నది ఒడ్డున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి స్థానికులకు ప్రయోజనం చేకూర్చేలా తీర్చిదిద్దుతామని, ఇందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

నగరంలో మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. నగరంలో వివిధ మార్గాల్లో మెట్రో రైలు విస్తరణకు సంబంధించిన అంశాలపై కేంద్ర మంత్రితో ఆయన చర్చించారు. ఈవిషయంలో తమకు చేయూతనివ్వాలని కోరారు.

### వరంగల్.. కరీంనగర్ సమస్యలపైనా...

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా కేంద్ర మంత్రి ఖట్టర్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

### ఎన్‌హెచ్‌ఎం బకాయిలు రాబట్టేందుకు కృషి....

తెలంగాణలో ప్రజారోగ్య రంగంపై తమ ప్రభుత్వం పెడుతున్న ప్రత్యేక శ్రద్ధను కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలో రెండో రోజైన మంగళవారం కేంద్ర మంత్రి నడ్డాతో భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కింద తెలంగాణకు రావల్సిన బకాయిలు రూ.693.13 కోట్లు వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజప్తి చేశారు. రాష్ట్రంలో ఆరోగ్య సేవలకు అంతరాయం కలగకుండా కేంద్రం వాటా నిధులను రాష్ట్ర ప్రభుత్వమే విడుదల చేసిందని, ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు.

### లోక్‌సభలో....

లోక్‌సభలో మంగళవారం జరిగిన ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎన్నికల్లో ఏ పార్టీ నుంచి గెలుపొందినా, రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా లోక్‌సభలో పోరాడాలని ఎంపీలకు సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. రాజకీయ వైరుధ్యాలు వేరు, రాష్ట్ర ప్రయోజనాలు వేరు అనే గుర్తించి ముందుకు సాగాలని, రాష్ట్ర ప్రయోజనాల సాధనకు పార్లమెంట్‌ను వేదికగా చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీలకు సూచించారు.

### ఆర్‌ఆర్‌ఆర్... రహదారుల విస్తరణ... ఐకానిక్ బ్రిడ్జి....

జాతీయ రహదారుల నిర్మాణం, నూతన జాతీయ రహదారుల ప్రకటనలో తెలంగాణ రాష్ట్రం వెనుకంజలో ఉండడంతో ఆ అంశంపైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగాన్ని ఇప్పటికే జాతీయ రహదారిగా ప్రకటించినందున, దక్షిణ భాగంలోని చౌటుప్పల్ నుంచి అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి వరకు (181.87 కి.మీ.) రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

హైదరాబాద్- కల్వకుర్తి (ఎన్‌హెచ్ 765కే) రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలని, హైదరాబాద్-శ్రీశైలం (ఎన్‌హెచ్ 765) మార్గంలో ఆమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్టు పరిధిలో నాలుగు వరుసల ఎలివేటెడ్ కారిడార్‌కు అనుమతులు మంజూరు చేయాలని కోరారు.

జగిత్యాల-పెద్దపల్లి-మంథని-కాటారం రాష్ట్ర రహదారిని జాతీయ రహదారిగా ప్రకటించాలని, హైదరాబాద్-మన్నెగూడ నాలుగు వరుసల జాతీయ రహదారికి (ఎన్‌హెచ్-163) ఎదురవుతున్న పర్యావరణ ఆటంకాలు తొలగించాలని, సేతు బంధన్ స్కీం కింద 12 ఆర్వోబీలు/ఆర్‌యూబీలను వెంటనే మంజూరు చేయాలని కేంద్ర మంత్రి గడ్కరీకి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో ఉన్న 1617 కి.మీ. పొడవైన జాతీయ రహదారుల స్థాయిని పెంచాలని ముఖ్యమంత్రి కోరారు.

# వేధింపులకు రాజీపడని మీడియా శిఖరం రామోజీ

చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

### సేవాభావంతో ముందుకెళ్లారు

"హైదరాబాద్ వెళ్లిన ఎవరైనా రామోజీ ఫిల్మ్ సిటీ చూడకుండా తిరిగొచ్చే పరిస్థితి లేదంటే అందులో ఆయన పడ్డ కష్టం ఉంది. విపత్తులు వచ్చినప్పుడు సేవాభావంతో రామోజీ ముందుకెళ్లారు. తుఫాన్లు వస్తే మన తెలుగురాష్ట్రాలైనా, ఇతర రాష్ట్రాలైనా సేవలందించారు. పెదపారుపూడి, తెలంగాణలోని నాగన్ పల్లి గ్రామాలను దత్తత తీసుకుని రూ.25 కోట్లతో అభివృద్ధి చేశారు. కోవిడ్ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో రూ.20 కోట్లు ఖర్చు చేసి ప్రజలకు సేవలందించారు.

40 ఏళ్లుగా నేను రామోజీని దగ్గరుండి చూశాను... ఆయనలో భయం లేదు. పోరాటం ఆయన జీవితంలో భాగం. ఏ విషయంలోనైనా రాజీలేకుండా పోరాటం చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ నెంబర్-1గా ఎలా ఉంటారో...తెలుగువారికి సేవలందించిన వ్యక్తిగా రామోజీని కూడా తెలుగు జాతి శాశ్వతంగా గుర్తు పెట్టుకుంటుంది." అని సీఎం చంద్రబాబు అన్నారు.

### విలువల కోసం రామోజీ బతికారు

"ఈ రోజుల్లో రేటింగ్ లు కోసం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వద్దకెళ్లి పనులు చేసుకుంటున్నారు. నాకు ఒక పని చెయ్యి, చెప్పిన వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వు, మంత్రి పదవి ఇవ్వు అని అడగలేదంటే అదీ రామోజీ నీతి నిజాయితీ. ప్రజాస్వామ్యం అపహాస్యం అయినప్పుడు తన వంతుగా వచ్చి పోరాడారు. చాలామంది పదవులుంటేనే సేవ చేస్తామనుకుంటారు. కానీ రామోజీ తనకు కావాల్సింది పదవులు కాదు ప్రజా చైతన్యంతో ప్రజలకు మేలైన సేవలందిస్తానని నిరూపించారు.

1982 వరకు కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదు. ప్రత్నామ్నాయం కోసం ఆలోచించి పార్టీ పెట్టిన 9 నెలల్లో ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చారంటే అందులో ప్రముఖ పాత్ర రామోజీరావుది ఉంది. ఆగస్టు సంక్షోభం వస్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడటం కోసం రాజీలేని పోరాటం చేశారు. ప్రజాస్వామ్యంలో పత్రికలకు స్వేచ్ఛ ఉంటుంది. ఫోర్త్ ఎస్టేట్ అయిన మీడియా రంగం ప్రజాస్వామ్యానికి పిల్లర్ లాగా ఉంటుంది. ఈనాడు పత్రికలో వార్తకు ఒకసారి ఉల్లంఘన కింద నోటీసులు ఇస్తే సుప్రీంకోర్టులో కూడా పోరాడి నిలబడ్డారు." అని సీఎం చంద్రబాబు గుర్తు చేసుకున్నారు.

రామోజీ సూచనతోనే రాజధానికి అమరావతి పేరు

"మార్గదర్శిపైనా అనేక కేసులు పెట్టారు...ఆయన్ను రకరకాలుగా హింసించారు. నేను ప్రజల కోసం పోరాడుతున్నా...సంపాదించిన ఆస్తులన్నీ పోయినా పర్వాలేదని రాజీపడకుండా పోరాడారు. 86 ఏళ్ల వయుసులో బెడ్ పై ఉన్నా ప్రజలకు న్యాయం జరగాలని కోరుకున్నారు. నేను ఆయన్ను చూసి నేర్చుకునేది ఒకటే...వినూత్నంగా సైబరాబాద్ నిర్మించి అభివృద్ధి చేశాను. హైదరాబాద్ అభివృద్ధిలో రామోజీ స్ఫూర్తి, ఆలోచనలు ఉన్నాయి.

విభజన అనంతరం ఏపీ రాజధానికి ఏ పేరు పెడితే బాగుంటుదని నేను ఆలోచిస్తే ఎంతో పరిశోధన చేసి అమరావతి పేరు పెట్టాలని నాకు సూచించారు. ప్రపంచమంతా అమరావతి అని మారుమోగింది. నూటికి నూరు శాతం ప్రజలు ఆమోదించిన నగరం అమరావతి. గత 5 ఏళ్లు అమరావతి ఇబ్బంది పడినా, మళ్లీ అమరావతి దశ దిశ మారుతుంది.తెలుగుజాతి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలుకుతుంది.

రామోజీ ఎవరినీ ఆయన వద్దకు పిలవరు. తన వద్దకు ఎవరైనా రావాలని కోరుకోరు. వస్తే గౌరవంగా మాట్లాడి, ఉన్నది ఉన్నట్లు చెప్తారు. కొన్ని పత్రికలు ఉన్నాయి. వేరే పార్టీలకు సంబంధించిన వార్తలు ప్రచురించవు. కానీ రామోజీరావు మాత్రం ప్రతి పార్టీకి, నాయకుడి సంఖ్యాబలాన్ని బట్టి ప్రాధాన్యం ఇచ్చారు. ఆయన అభిప్రాయాలను ఎడిటోరియల్ పేజీలో మాత్రమే రాశారు.

నా పాలనపైనా ఎన్నో వార్తలు రాశారు. కానీ ఆయన ఒకే మాట అన్నారు.. నేను పత్రికా రంగంలో ఉన్నాను...నన్ను ఎన్నిసార్లు కలిసినా నా స్వేచ్ఛకు భంగం కలగకూడదు. మిమ్మల్ని నేను ఏమీ అడగను. నన్ను మీరు ఏమీ అడగొద్దు అని చెప్పి విలువల కోసం బతికారు.

పని చేస్తూ కూడా చనిపోవాలని కోరుకున్నారు. నిరంతరం పని చేయాలన్నది ఆయన ఆలోచన. ఈ ఆలోచన కొంత మంది మాత్రమే చేయగలుగుతారు. చనిపోయినప్పుడు కూడా ఎక్కడ అంత్యక్రియలు చేయాలో ముందుగానే నిర్ణయించుకున్నారు." అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

తెలుగు భాషన్నా...తెలుగు జాతన్నా ఎనలేని ఆప్యాయత

"తెలుగు భాష అంటే రామోజీకి ఎనలేని అభిమానం...తెలుగుజాతి అంటే ఎనలేని ఆప్యాయత. తెలుగు జాతి, మనదేశం ఎప్పుడూ బాగుండాలని, విలువలతో కూడిన సమాజం ఉండాలని రామోజీ కోరుకున్నారు. తెలుగు ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తున్నా...రామోజీ వారసత్వం కొనసాగించాలి. కిరణ్, వారి కుటుంబ సభ్యులను కూడా కోరుతున్నా...రామోజీ, ఆయన స్థాపించిన వ్యవస్థ 10 కోట్ల మంది ప్రజల ఆస్తి.

రామోజీ స్థాపించిన వ్యవస్థలను భావితరాలకు అందించాలి. తెలుగుజాతిలో ఆయన స్ఫూర్తి ఉండాలి. ఎన్టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని మనమంతా ఎప్పటి నుండో అడుగుతున్నాం...రామోజీరావుకు కూడా భారతరత్న అడగడం మనందరి బాధ్యత. ఎన్టీఆర్, రామోజీరావు ఇద్దరూ ఇద్దరే." అని సీఎం చంద్రబాబు అన్నారు.


### అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు

"అమరావతి...రాజధానికి ఆ పేరు పెట్టాలని నాకు సలహా ఇచ్చారు. అందుకే ఆయన గుర్తుండేలా అమరావతిలో రామోజీ విజ్ఞాన్ కేంద్రం ఏర్పాటు చేస్తాం. రాజధానిలో ఏదైనా ఒక రహదారికి రామోజీరావు మార్గం అని పేరు పెడతాం. విశాఖలో ఆయన జీవితాన్ని ప్రారంభించి, పేపరు స్థాపించినందున చిత్రనగరికి రామోజీ చిత్రనగరిగా పేరు పెడతాం.

ఎంతోమంది పుడతారు..చనిపోతారు..కొంతమంది మాత్రమే చరిత్రలో నిలుస్తారు. రామోజీరావు లాంటి వారే చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఆయన సంస్మరణ సభ నిర్వహించడం నా అదృష్టం. రామోజీరావుకు తగిన గుర్తింపు ఇస్తాం. రామోజీ ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నా." అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || బుధవారం 26, జూన్ 2024





## విశ్వసనీయతకు విశ్వరూపం
# రామోజీరావు

- శ్రమయేవ జయతే అనే పదానికి పర్యాయపదం
- తెలుగుభాషకు పట్టాభిషేకం చేసిన భాషా ప్రేమికుడు
- విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్

విజయవాడ,మహానాడు:
జీవితంలో ఏదైనా సాధించాలి అనుకునే వాళ్లకి రామోజీరావు జీవితాన్ని మించిన పాఠ్యాంశం ఏ బిజినెస్ స్కూల్‌లోనూ, ఏ యూనివర్సిటీలోనూ దొరకదు. శ్రమయేవ జయతే అనే పదానికి పర్యాయపదం. విశ్వసనీయతకు విశ్వరూపం రామోజీరావు .

ఎదిగే కొద్దీ ఒదిగి ఉండటం అనే పదానికి మానవ రూపం కల్పిస్తే అది రామోజీరావు. సంపూర్ణ మానవుడికి ఉండాల్సిన విశిష్ట లక్షణాలు అనేకం రామోజీరావులో ఉన్నాయి. ఒకప్పుడు మీడియాలో ఏదైనా వార్త వస్తే నిజం అనుకునే వాళ్లు. ఇప్పుడు "నిజమా..?" అనుకుంటున్నారు.

ఇలాంటి రోజుల్లో కూడా ఈనాడు – ఈటీవీలో ఒక వార్త వచ్చిందంటే అది నిజమే అని జనం నమ్ముతున్నారంటే అదీ రామోజీరావు కి ఉన్న క్రెడిబులిటీ. ఈ ప్రపంచంలో డబ్బుంటే దేనినైనా కొనుక్కోవచ్చు. ఒక్క క్రెడిబులిటీని తప్ప. అది అమెజాన్‌లో ఆర్డర్ ఇస్తే దొరికే వస్తువు కాదు.

విశ్వసనీయత అనేది ఒక్కో ఇటుక పేర్చి నిర్మించుకునే సౌధం లాంటిది. కాలం దానికి ప్రతి రోజూ అనేక పరీక్షలు పెడుతుంది. వాటిని తట్టుకుని క్రెడిబులిటీని కాపాడుకోవటం ఒక పెద్ద ఛాలెంజ్.

రామోజీరావు తన 62 ఏళ్ల వ్యాపార సామ్రాజ్యంలో వెనకేసుకుంది ఏదైనా ఉంది అంటే అది... విశ్వసనీయతే. దానిని మించిన సంపద లేదు. కేవలం కోటికి ఒకరికి మాత్రమే అది సాధ్యం. దేశంలో ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ అనేవి చాలా డెలికేట్‌గా ఉంటాయి. ఏ చిన్న అనధికార వార్త వచ్చినా అవి వణికిపోతాయి. జనం మీద పడిపోతారు. అవి నేషనల్ బాంక్స్ కానీ ప్రైవేట్ ఇనిస్టిట్యూషన్స్ అయినా సరే.

కానీ రామోజీరావు మార్గదర్శి మాత్రం అందుకు మినహాయింపు. గత పాలకుడు, ప్రభుత్వం మార్గదర్శి మీద ఆరోపణలు చేసి, ఫిర్యాదులు చేసి, ప్రజల సొమ్ములకు గ్యారంటీ లేదు, ఈ సంస్థను నమ్మకండి అని పేపర్లో అడ్వర్టయిజ్ మెంట్లు ఇచ్చింది. అయినా ఒక్కరంటే ఒక్క కస్టమర్ కూడా మార్గదర్శిని అనుమానించలేదు అంటే అది రామోజీ రావు క్రెడిబులిటీ అంటే కొంతమంది ఎన్ని జన్మలెత్తినా అలాంటి విశ్వసనీయతను పొందలేరు.

కొంతమంది మీడియా సంస్థలు పెట్టి, వివిధ పార్టీల వద్ద రాజ్యసభ వంటి పదవులు తీసుకున్నవాళ్లు ఉన్నారు. కానీ రామోజీరావు ఏనాడు వాటిని ఆశించలేదు. నిజానికి వచ్చిన అవకాశాలను కూడా తిరస్కరించారు. ఎలాంటి ప్రతిఫలాపేక్షా లేకుండా సేవ చేశారు.

సృజనాత్మకత, కొత్తగా ఆలోచించటం అనేవి రామోజీ రావులో ఉన్న విశిష్ట లక్షణాలు. అవే ఆయన వ్యాపార సంస్థల సక్సెస్‌కు కారణం. అందుకే రామోజీరావు అంటే ప్రతి తెలుగువాడు తమ కుటుంబ పెద్దగా భావిస్తారు. ఒక సెక్షన్ ఆఫ్ మీడియా రామోజీరావు మీద ప్రతిరోజూ బురద చల్లుతున్నా ఏరోజూ కూడా ఆయన వాటికి కౌంటర్ ఇవ్వలేదు. కనీసం ప్రతిస్పందించలేదు.

కారణం ఏంటంటే... ఆయన తనపై వచ్చే విమర్శలను పట్టించుకోరు. కేవలం తన కర్తవ్యం మీద మాత్రమే వారు దృష్టి పెడతారు. అందుకే ఆయన గ్రేట్ హ్యూమన్ బీయింగ్‌గా నిలిచారు. కొండల్లో గుట్టల్లో భూతలస్వర్గం లాంటి రామోజీ ఫిలింసిటీని నిర్మించాలి అనే ఆయన ఆలోచనే ఒక సాహసం. ఆయన గొప్ప విజనరీ.

తెలుగుభాషకు పట్టం కట్టి, పట్టాభిషేకం చేసిన భాషా ప్రేమికుడు. తెలుగుజాతి ఘనకీర్తి శాశ్వతంగా నిలిచిపోయేలా ఆంధ్రుల రాజధానికి అమరావతిగా నామకరణం చేసిన చరితార్థుడు రామోజీరావు.

సద్విమర్శలను స్వీకరించటం, నిరాడంబరంగా ఉండటం, నిత్య విద్యార్థిలాగా నిరంతరం కొత్త విషయాలను తెలుసుకోవటానికి ఆసక్తి చూపటం ఇవన్నీ ఆయనలో ఉండే గ్రేట్ క్వాలిటీస్. 1975లో ఎమర్జన్సీ నుంచి జగన్ పాలన వరకు ఆయన అధికారంలో ఉన్న వాళ్లు తప్పు చేసినప్పుడు, ప్రజల హక్కులను కాలరాచినప్పుడు ధైర్యంగా ఎదురుతిరిగారు. ప్రజల తరపున ప్రశ్నించారు. ఆ క్రమంలో వ్యక్తిగతంగా ఎంత నష్టం వాటిల్లినా ఆయన లెక్క చేయలేదు. అదీ ఆయనకు ప్రజల పట్ల ఉన్న కృతజ్ఞతా భావం. రామోజీరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా అక్షరం రూపంలో ఎప్పుడూ మన మధ్యనే ఉంటారు.

# రేవంత్ గాలి మాటలు మాట్లాడటం సరికాదు

- మహబూబ్ నగర్ లో బిజెపి ఎలా గెలిచింది?
- రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డిపల్లిలో బీజేపీకి మెజారిటీ వచ్చింది
- రేవంతే అక్కడ బీజేపీ కి కాంగ్రెస్ ఓట్లు మళ్లించారా?
- ఢిల్లీలో రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఫైర్


హైదరాబాద్, మహానాడు:
పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి కుమ్మక్కు అయ్యాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఆరోపించడం విడ్డూరం. మెదక్ లో బిజెపిని బిఆర్ఎస్ పార్టీయే గెలిపించిందని సీఎం స్థాయి వ్యక్తి గాలి మాటలు మాట్లాడటం సరికాదు.

మెదక్ పార్లమెంటు పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజక వర్గాలుంటే అందులో మూడు చోట్ల బిఆర్ఎస్ మెజారిటీ సాధించింది. రఘునందన్ రావు సొంత నియోజకవర్గం దుబ్బాకలో కూడా బిఆర్ఎస్ మెజారిటీ సాధించింది. రేవంత్ రెడ్డి సొంత గ్రామం కొండారెడ్డి పల్లి లో బీజేపీ కి మెజారిటీ వచ్చింది ..రేవంతే అక్కడ బిజెపి కి కాంగ్రెస్ ఓట్లు మళ్లించారా?

రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన మహబూబ్ నగర్ లో బిజెపి ఎలా గెలిచింది? మహబూబ్ నగర్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలున్నారు. వారంతా కలిసి బిజెపిని గెలిపించారా?

కొడంగల్లో రేవంత్ రెడ్డి 32 వేల మెజారిటీతో గెలిచారు. పార్లమెంటు ఎన్నికల్లో అక్కడ కాంగ్రెస్ అభ్యర్థికి 21 వేల మెజారిటీ మాత్రమే వచ్చింది. మిగతా ఓట్లను రేవంత్ రెడ్డి బిజెపికి వేయించారా? రేవంత్ రెడ్డి ప్రాతినిథ్యం వహించిన మల్కాజిగిరిలో బిజెపి భారీ మెజారిటీతో ఎలా గెలిచింది? ఈ రెండు చోట్ల కాంగ్రెస్ పార్టీ బిజెపిని గెలిపించిందా?

బిజెపి పంచన చేరింది, మోడీ శరణు చొచ్చింది రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో ఉండి బీజేపీ ఎజెండా అమలు చేస్తున్నది రేవంత్ రెడ్డి . నిండు సభలో మోడిని పెద్దన్న అని సంబోధించింది రేవంత్ రెడ్డి. మోడీ, రేవంత్ రెడ్డి కుమ్మక్కై సింగరేణిని ప్రైవేటు పరం



చేస్తున్నారు.

విభజన హామీలపై రేవంత్ రెడ్డి, మోడీ ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయడం లేదు.

రెండు జాతీయ పార్టీలు కలిసి ప్రాంతీయ శక్తి అయిన బిఆర్ఎస్ ను టార్గెట్ చేశాయి. బిజెపి, బిఆర్ఎస్ ఒక్కటయ్యాయని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గు చేటు.



## పాపం.. పుంగనూరు పెద్దిరెడ్డి!

- నియోజకవర్గానికి వెళ్లలేని దుస్థితి
- సొంత కౌన్సిలర్ల తిరుగుబాటు
- టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్లు
- త్వరలో మరికొందరి చేరిక
- ఖాళీ అవుతున్న వైసీపీ పుంగనూరు మున్సిపాలిటీ
- పుంగనూరులో ఆరిపోయిన పెద్దిరెడ్డి ప్రభ

(మార్తి సుబ్రహ్మణ్యం)
ఆయన రెండు నెలల క్రితం వరకూ ఉమ్మడి చిత్తూరు జిల్లాకు మకుటం లేని రారాజు. అనంతపురం కూడా ఆయన సామ్రాజ్యమే. అక్కడ కలెక్టరుగా రావాలన్నా, ఎస్పీగా వెళ్లాలన్నా ఆయన అనుమతి తీసుకోవాల్సిందే. ఇక సీఐ, డీఎస్పీల సంగతి చెప్పనక్కర్లేదు. పుంగనూరు కేంద్రంగా చక్రం తిప్పిన రారాజుకు.. ఇప్పుడు సొంత నియోజకవర్గంలో అడుగుపెట్టలేని దయనీయం.

ఆయనను నియోజకవర్గంలోకి రానీయమని హెచ్చరించటంతో 20 రోజుల నుంచి ఇంటికే పరిమితం కావలసిన దుస్థితి. కనీసం తనను గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు చెప్పుకోలేని దయనీయం. చివరాఖరకు ఆయన పుణ్యాన కౌన్సిలర్లుగా గెలిచిన వారే ఇప్పుడు తిరుగుబాటుబావుటా ఎగరేసిన విషాదం. బహుశా ఇలాంటి దుస్థితి వస్తుందని ఆయన కలలో కూడా ఊహించి ఉండరు. శతాబ్దాలుగా పుంగనూరు నియోజకవర్గం, కేంద్రంగా జిల్లా–రాష్ట్ర రాజకీయాల్లో చక్రం తిప్పిన మాజీ మంత్రి, సిట్టింగ్ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆరిపోతున్న రాజకీయ ప్రభ ఇది.

మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి వంటి రాజకీయయోధుడికి సైతం సినిమా కష్టాలు తప్పటం లేదు. అధికారంలో ఉన్నప్పుడు ఒక వెలుగు వెలిగిన పెద్దిరెడ్డి హవా ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు. ఐదేళ్ల పాటు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును వేధించి, ఆయనపై రాళ్లు వేయించి, చివరాఖరకు హత్యాయత్నం కేసులు కూడా పెట్టించిన పెద్దిరెడ్డి పరిస్థితి ప్రస్తుతం సొంత నియోజకవర్గంలోనే దారుణంగా మారింది. చంద్రబాబును కుప్పంలో, బాలకృష్ణను హిందూపురంలో ఓడిస్తానని సవాల్ విసిరిన పెద్దిరెడ్డికి, ప్రస్తుతం సొంత నియోజకవర్గంలో కాలుపెట్టే పరిస్థితి లేదు. అధికారంలో ఉన్న రోజుల్లో తమపై అక్రమ కేసులు పెట్టించి వేధించిన పెద్దిరెడ్డిని నియోజకవర్గంలోకి రానిచ్చేది లేదని టీడీపీ కార్యకర్తలు రోడ్లపై బైఠాయిస్తున్నారు. దీనితో



గత 20 రోజుల నుంచి గెలిచిన ఎమ్మెల్యే అయిన పెద్దిరెడ్డి పొరుగున ఉండిపోవలసిన దుస్థితి.

అది చాలదన్నట్లు.. తాజాగా ఆయన పెంచి పోషించి, కౌన్సిలర్లుగా తయారుచేసిన వారే పెద్దిరెడ్డిపై తిరుగుబాటు చేసిన దయనీయం. పుంగనూరు మున్సిపల్ చైర్మన్ అలీంబాషాతో సహా 12 మంది కౌన్సిలర్లు టీడీపీలో చేరారు. పెద్దిరెడ్డి చేతిలో ఓడిపోయిన టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో, మరికొందరు కౌన్సిలర్లు త్వరలో సైకిల్ ఎక్కేందుకు సిద్ధమవుతున్నారట.

నిజానికి పెద్దిరెడ్డి 1970వ దశకం నుంచి రాజకీయాల్లో ఉండి, మంత్రి– ఎమ్మెల్యే పదవులు అనుభవించినప్పటికీ.. పుంగనూరులో మాత్రం ఎదురులేకుండా చూసుకున్నారు. గతంలో ఎన్టీఆర్,చంద్రబాబు సీఎంలుగా ఉన్నప్పటికీ తన నియోజకవర్గంలో చక్రం తిప్పారు. కానీ ఈసారే రింగు రివర్సయింది. దానికి కారణం.. ఆయన గత ఐదేళ్లు వ్యక్తిగతంగా చంద్రబాబును వేధించడంతోపాటు, రాజకీయంగా టీడీపీని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడమే.

అధికారంలో ఉన్నప్పుడు విర్రవీగితే.. అది పోయిన తర్వాత ఇలాంటి విషాదాలే ఎదురవక తప్పదు. అధికారం ఉన్నప్పుడు ప్రత్యర్థులను శత్రువుల్లా వేధిస్తే.. అది పోయిన తర్వాత, తమకూ అదే పరిస్థితి తమకూ ఎదురవుతుందనటానికి పెద్దిరెడ్డి విషాదమే ఉదాహరణ.

## జూలై 1న ఇంటి వద్దే
# ఫించన్ల పంపిణీ

- పెంచిన ఫించన్ల మేరకు రూ.4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారుల ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు
- గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఉ.6 నుండి ఫించన్లు పూర్తి అయ్యే వరకూ పంపిణీ చేయాలి
- ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు కేటాయింపు, అవసరం మేరకు ఇతర శాఖల ఉద్యోగులకు పురమాయింపు
- 29వ తేదీ శనివారం నాడే బ్యాంకుల నుండి నగదును డ్రా చేసుకుని పంపిణీకి సిద్ధం కావాలి
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్

అమరావతి,మహానాడు:
ఎన్టీఆర్ భరోసా ఫించన్ల పథకం అమల్లో బాగంగా నూతన ప్రభుత్వం పెంచి సామాజిక భద్రతా ఫించన్లను జూలై 1 ఫించనుదారుల ఇంటి వద్దే పంపిణీకి పటిష్టమైన ఏర్పాట్లను చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా నున్న 65,18,496 మంది ఫించనుదారులు అందరికీ పెంచిన ఫించన్లను ఒక్క రోజులోనే గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పంపిణీ చేయించాలన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఫించన్ల పంపిణీ విషయంలో అనుసరించాల్సిన విధి విధానాలను వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఒకటవ కేటగిరీలోని వృద్దులు, వితంతువులు తదితర 11 ఉప కేటగిరీలకు చెందిన వారి ఫించను సొమ్మును రూ.3 వేల నుండి రూ.4 వేలకు పెంచిన నేపథ్యంలో జూలై 1 వ తేదీన రూ.4 వేలతో పాటు ఏప్రిల్, మే మరియు జూన్ మాసాలకు సంబందించి పెరిగి ఫించను సొమ్ము నెలకు రూ.1,000/- ల చొప్పు మూడు మాసాల ఎరియర్స్ కలుపుకుని మొత్తం రూ.7,000/-లను పంపిణీ చేయాలని ఆదేశించారు.

రెండో కేటగిరీలోని పాక్షిక దివ్యాంగులకు రూ.3 వేల నుండి రూ.6 వేలకు, మూడో కేటగిరీలోని పూర్తి స్థాయి దివ్యాంగులకు రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు నాల్గో కేటగిరీలోని కిడ్నీ, తలసేమియా వంటి దీరకాలిక వ్యాధులతో బాధపడేవారికి రూ.5 వేల నుండి 10 వేలకు ఫించను సొమ్ము పెంచిన విధంగా పంపిణీ చేయాలని సూచించారు. మిగిలిన ఐదో కేటగిరీలోని వారికి గతంలో వలే ఎటు వంటి మార్పు లేకుండా యాధావిధిగా ఫించను సొమ్మును పంపిణీ చేయాల్సి ఉందన్నారు.

పెంచిన ఫించన్ల మేరకు జూలై 1 తేదీన రూ.4,399.89 కోట్లను 65,18,496 మంది ఫించనుదారుల ఒక్క రోజులోనే పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు. ఇందులో రూ.4,369.82 కోట్లను 64.75 లక్షల ఫించనుదార్ల ఇళ్ల వద్ద, మిగిలిన సొమ్ము రూ.30.05 కోట్లను రాష్ట్రానికి బయట ఉండే 0.43 లక్షల ఫించను దారులు, బయట చదువుకునే దివ్యాంగ విద్యార్థులకు



డిబిటి పద్దతో పంపిణీ చేయాలని ఆదేశించారు.

ఇళ్ల వద్ద నగదు రూపేణా పంపిణీ చేయాల్సిన ఫించను సొమ్మును 29 వ తేదీ శనివారం నాడే సంబందిత బ్యాంకు బ్రాంచ్‌ల నుండి డ్రా చేసుకుని సిద్దంగా ఉంచుకోవాలన్నారు. జూలై 1న ఉదయం 6.00 గంటల నుండి ఫించనుదార్ల ఇంటి వద్దే ఫించను సొమ్మును పంపిణీ చేసేందుకు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులతో పాటు అవసరం మేరకు ఇతర శాఖ ఉద్యోగుల సేవలను వినియోగించుకోవాలన్నారు. ఒక్కొక్క ఉద్యోగికి 50 గృహాలు చొప్పున ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని అప్పగించే విధంగా క్లస్టర్ల వారీగా మ్యాపింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం కల్లా పూర్తి చేయాలన్నారు.

సాధ్యమైనంత మేర ఒకేరోజు ఈ ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, అనివార్య కారణాల వల్ల ఇంకా ఎవరన్నా మిగిలిపోయి ఉంటే రెండో రోజు కూడా ఈ పంపిణీ కార్యక్రమాన్ని కొనసాగించాలన్నారు. ఆధార్ బయోమెట్రిక్, ఫేషియల్, ఐరిష్, ఆర్బిఐఎస్ అథంటికేషన్ ఆధారంగానే ఫించను సొమ్మును పంపిణీ చేయాలని, పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ సర్టిఫికేట్ ను కూడా జారీ చేయాలని ఆదేశించారు. ఫించన్ల పంపిణిలో ప్రభుత్వానికి ఎటు వంటి మాట రాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

రాష్ట్ర గృహ నిర్మాణ, గ్రామ, వార్డు సచివాలయాల శాఖ స్పెషల్ సిఎస్ అజయ్ జైన్, పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, ఆర్థిక శాఖ కార్యదర్శులు సౌరబ్ గౌర్, సత్యనారాయణ, గ్రామ వార్డు సచివాలయాల శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులతోపాటు అన్ని జిల్లాల కలెక్టర్లు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

4

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024

# రేవంత్ రెడ్డి అన్న.. సిగ్గుందా మీకు?

- **బ్లూబుక్ తయారుచేస్తున్నాం :**
- **ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

హైదరాబాద్, మహానాడు: ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేయనివ్వటం లేదు. దీనిపై కోర్టులో పిటిషన్ వేసాను. కోర్టు ఆదేశాలు ఇచ్చింది. స్థానిక శాసన సభ్యుడు పంపిణీ చేయవచ్చని ఆదేశాలు ఇచ్చింది. జీఓను కచ్చితంగా ఫాలో కావాల్సిందే అని కోర్టు చెప్పింది. రేవంత్ రెడ్డి ఆదేశాలతో పొన్నం ప్రభాకర్ అడ్డుకుంటు న్నారు. రేవంత్ రెడ్డి అన్న ఏ విధంగా కళ్యాణ



లక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్నారు? ఏ హోదాలో ఆయన పంచు తున్నారు? సిగ్గుందా మీకు? మీరు గెలిచినట్టే మేము కూడా ప్రజలు ఓట్లు వేస్తే గెలిచిన వాళ్ళమే. ఇవాళ మమల్ని ఇబ్బంది పెడుతున్నారు. అధికారుల ఓవరాక్షన్‌పై బ్లూబుక్ తయారు చేస్తున్నాం. రేపు మేము అధికారంలోకి వచ్చాక చూపిస్తాం. నన్ను ఇబ్బంది పెట్టండి కానీ, హుజురాబాద్ ప్రజలని ఇబ్బంది పెట్టొద్దు..

# 28 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది

- **ఏడు నెలల్లో పరిపాలన గాడి తప్పింది**
- **రైతు భరోసాకి అర్హులు ఎవరో చెప్పడం లేదు**
- **కిషన్ రెడ్డి మొదటి గిఫ్ట్ గా బొగ్గు గనుల ను వేలం వేశాడు**
- **బీఆర్ఎస్ నేత జి.దేవి ప్రసాద్**

హైదరాబాద్, మహానాడు:

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరునెలలు దాటి పోయింది.పరిపాలన పూర్తిగా గాడి తప్పింది. ప్రజలను మభ్యపెట్టి ఓట్లు వేయించుకున్నారు తప్పా ప్రజలకు సంబంధించి ఏ యొక్క సంక్షేమం అమలు చేయడం లేదు. మా హయంలో ఒకవైపు సంక్షేమం, మరో వైపు అభివృద్ధి చేసి చూపించిన ఘనత కేసీఆర్‌ది.

ఇప్పుడున్న ప్రభుత్వం 28 వేల కోట్ల రూపాయలు అప్పు చేసింది. ఏడు నెలల్లో పరిపాలన గాడి తప్పింది. ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు చెయ్యలేదు... రుణమాఫీ ఎవరికి ఇస్తారు, ఎవరికి ఇవ్వరో క్లారిటీ ప్రభుత్వం దగ్గర లేదు. రైతు భరోసాకి అర్హులు ఎవరో ప్రభుత్వం చెప్పడం లేదు. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి బిజిగా ఉన్నారు. అన్ని వర్గాలు రోడ్ల మీదకు వస్తున్నారు.

రాబోయే రోజుల్లో అన్ని వర్గాలకు బిఆర్ఎస్ అండగా ఉంటుంది. వారితో కలిసి ఉద్యమిస్తాం. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మొదటి గిఫ్ట్‌గా బొగ్గు గనులను వేలం వేశాడు, రాబోయే రోజుల్లో ఇంకెన్ని వేలం వేస్తారో తెలియదు.



కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకల ధోరణి ప్రదర్శిస్తుంది. ప్రభుత్వ రంగ సంస్థలను వేలం వేస్తుంటే, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రైవేటీకరణ వేలంలో పాల్గొంటున్నారు.




# తెలుగుభాషకు రామోజీ చేసిన అనిర్వచనీయం

- **తెలుగు ఉన్నంతవరకూ రామోజీ చిరస్థాయిగా ఉంటారు**
- **రామోజీ సంస్థలో పని చేయడం వల్లే సమయ పాలన నేర్చుకున్నా**
- **బీజేపీ అధికార ప్రతినిధి, ఉషా సాహితీ పత్రిక సంపాదకులు ఆర్ డి. విల్సన్**

అమరావతి, మహానాడు

ఈనాడు సంస్థలో పని చెయ్యడం వల్లే తాను సమయ పాలన గురించి నేర్చుకున్నాను అని బీజేపీ అధికార ప్రతినిధి మరియు ఉషా సాహితీ పత్రిక సంపాదకులు విల్సన్ ఏశరత్ చంద్ర అన్నారు.జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సమావేశంలో ఒక అతిధిగా పాల్గొని మాట్లాడారు. ముందు రామోజీరావు చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు.

ఈ సందర్భంగా ఆయన తన ఉపన్యాసం కొనసాగిస్తూ ప్రజా సమస్యలు ఎలుగెత్తి చాటడంలో ఈనాడు ముందు వరసలో ఉండేది అని, ఈనాడులో తాను పని చేసిన కాలాన్ని,తన అనుభవాలు నెమరేసుకున్నారు. మద్య నిషేధ సమయంలో తాను పదిరోజులు పాటు వరుసగా రాసిన ఆర్టికల్స్‌ను రామోజీ ప్రశంసించడం తన జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకం అన్నారు.

ఆ రోజుల్లో విలువలు కోసం వారమన్నారు. అవినీతి అధికారులకు వ్యతిరేకంగా కలం ఝళి పించామన్నారు. ఇప్పుడు పతన విలువలు నడుస్తు న్నాయన్నారు. క్వాలిటీ జర్నలిజానికి రామోజీ పెట్టింది పేరు అన్నారు.రామోజీ స్ఫూర్తి తోనే ఉషా పత్రిక స్థాపించాను అన్నారు.

ఈ సందర్భంగా జాప్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉప్పల లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఈరోజు పత్రికల్లో పని చేసే వాళ్ళలో 90 శాతం ఈనాడు సంస్థ నుండి బయటకు వచ్చిన వారే అన్నారు. తాను కడపలో పనిచేసేటప్పుడు నికార్సగా సాక్షాదారాలతో కూడిన సంచలన వార్తలు ఇస్తే, ఈనాడు సంస్థలో ప్రచురించే వారు. అప్పట్లో ఇద్దరు మంత్రులకి ఉద్వాసన పలకడానికి తాను రాసిన వార్తలే కారణమని, జర్నలిస్టుకి పూర్తి స్వేచ్ఛ ఇవ్వడం రామోజీ ఆలోచన విధానం అని అన్నారు.

ఒకటో తేదీ నాటికి జీతాలు ఇవ్వడం ఒక ఈనాడు సంస్థకే సాధ్యం అన్నారు. ఉద్యోగుల పట్ల స్పష్టమైన వైఖరితో ఉండడంతో పాటు, వారి వెల్ఫేర్ గురించి కూడా రామోజీ ఆలోచించేవారు అన్నారు.

మరో ముఖ్య అతిధి గా విచ్చేసిన తెలుగుదేశం నేత పట్టాభి రామ్ మాట్లాడుతూ తెలుగు భాషను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. తన కూతురు తో కూడా రోజూ అరగంట తెలుగు పేపర్ చదివిస్తున్నాను అన్నారు. తెలుగు భాషను పరిరక్షించడానికి తెలుగువారి ఆత్మగౌరవాన్ని దశ




దిశలు తీసుకెళ్లడానికి రామోజీ చేసిన సేవలు చిరస్మరణీయ మన్నారు. జగన్ రాక్షస ప్రభుత్వాన్ని దించడంలో జర్నలిస్టుల పాత్ర గణనీయమైందన్నారు. ఇటీవల ఫలితాలు వెలువడగానే తాను ముందు ఫోన్ చేసింది జర్నలిస్టులకే అన్నారు.

జనసేన నేత గాదె వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో మార్పు కోసం వారి సమస్యల పరిష్కారం కోసం జర్నలిస్టులు నిరంతరం తపన పడుతుంటారని అన్నారు. రామోజీరావు తెలుగు వాడవడం గర్వకారణం అన్నారు. తెలుగు భాషాభివృద్ధికి రామోజీ చేసిన ఎనలేని కృషిని, పవన్ కళ్యాణ్ ముందు కొనసాగిస్తాడన్నారు.

బిజెపి అధికార ప్రతినిధి బాజీ మాట్లాడుతూ.. జర్నలిస్టులు, కొవ్వొత్తిలా కరిగిపోతూ ప్రజల జీవితాల్లో మార్పు కోసం పని చేస్తున్నారన్నారు. ఎన్నో కష్టాలుకోర్చి ప్రజలకు సమాచారం ఇస్తున్నారన్నారు. సమావేశంలోజాప్ అధ్యక్షులు ఏ. రవితేజ, జనరల్ సెక్రటరీ ఆర్.వి.సత్య న్నారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు వి.సత్య నారాయణ, లలిత తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ తోరణం ఉంచుతారా లేదా?

- **సీఎం ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభించడానికి వెళ్లడం విడ్డూరం**
- **పనికిమాలిన పథకాల మీద కోట్లు ఖర్చు పెడుతున్నారు**
- **పేదవాడి ఆరోగ్యం కోసం ఖర్చు చేయండి**
- **దయనీయంగా ప్రభుత్వ ఆస్పత్రులు**
- **బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి**

హైదరాబాద్, మహానాడు:

ఆరునెలల తర్వాత జిలాల్లో అధికారికంగా తిరగడానికి ముఖ్యమంత్రికి తీరింది. ప్రతిపక్ష పార్టీపై దాడులు, ఢిల్లీ టూర్లు కేసులు నమోదు చేయించడం ఇవ్వన్నీ పూర్తి చేసుకుని పర్యటనకు వెళ్తున్నారు. ఉద్యమాల గడ్డ ఓరుగల్లు పర్యటన మొదట ఎంచుకోవడం మంచిదే కానీ, ప్రైవేట్ ఆస్పత్రి ప్రారంభించడానికి వెళ్లడం విడ్డూరం గా ఉంది.

ఓరుగల్లు పర్యటన సందర్భంగా సీఎంకు మా 5 డిమాండ్లు. ఎంజీఎంను సదర్శించాలి. కేసీఆర్ శంకుస్థాపన చేసిన మల్టిస్పెషాలిటి ఆస్పత్రి పనులు త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలి. ఎయిమ్స్ ఆస్పత్రిలో ఉన్న సమస్యలు తీర్చాలి. కాకతీయ తోరణం ఉంచుతారా లేదా? సీఎం వైఖరి చెప్పాలి.

గొప్ప చరిత్ర ఉన్న ఎంజీఎం సందర్శించాల్సింది పోయి, కార్పొరేట్ ఆస్పత్రి సీఎం తన చేతులతో ఓపెన్ చేయబోతున్నారు. రాష్ట్రంలో దయనీయంగా ప్రభుత్వ ఆస్పత్రులు ఉన్నాయి.




ఆస్పత్రిలో తక్కువ మంది వైద్యులతో రోగుల భారీ క్యూ లైన్లు కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో టెస్ట్‌ల కోసం ప్రైవేట్ సంస్థల పై ఆధారపడాల్సి వస్తుంది. ఎంజీఎం ఆస్పత్రిలో సరిపడ బెడ్లు లేవు, పారమెడికల్ విధానం లేదు, ఒక్కో బెడ్‌లో ఇద్దరు ముగ్గురు రోగులు ఉంటు న్నారు. చాలి చాలని వసతుల మధ్య చికిత్స చేస్తున్న డాక్టర్లకు మొక్కాలి. ఎంజీఎం ఆస్పత్రిలో కరెంట్ 5 గంటల పాటు లేకపోవ డంతో రోగులు విలవిల్లాడారు.

కాంగ్రెస్ పాలన అటకెక్కింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మూలిగే నక్కమీద తాటికాయ పడినట్లుగా ఉంది. స్వతంత్ర దేశంలో ఉచిత వైద్యం కోసం ఇంకా మీడియా ముందు మాట్లాడటం దుర దుష్టకరం. పనికిమాలిన పథకాల మీద కోట్లు ఖర్చు పెడు తున్నారు. పేదవాడి ఆరోగ్యం కోసం ఖర్చు చేయండి

# ఏయూ రెడ్డిగారికి.. బాబు సీఎం కాదట!

- **ఆంధ్రా వర్శిటీ వీసీ రెడ్డిగారి రూటే సెపరేటు**
- **ఆయన చాంబరులో కనిపించని సీఎం చంద్రబాబు ఫొటో**
- **గతంలో జగన్ నిలువెత్తు చిత్రపటం వద్ద ఫొటోలు**
- **జగన్‌రెడ్డి భక్తసమాజం తీరే వేరప్పా**
- **అవి వర్శిటీలా? రెడ్ల ఆశ్రమాలా?**
- **ప్రసాదరెడ్డి రాజీనామాకు రోడ్డెక్కిన విద్యార్థులు**

(మార్తి సుబ్రహ్మణ్యం)

మనం ఓటు వేయని అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచినా ఆయన మనకు ఎమ్మెల్యేనే. మనకు ఇష్టం లేని పార్టీ గెలిచి.. ఆ నేత సీఎంగా ఎన్నికైతే, ఆయన మనకు ఇష్టం లేకపోయినా ముఖ్యమంత్రే. ఇది చదువులేని పామరులకూ తెలిసిన పాయింటే. కానీ పెద్ద పెద్ద చదువులు చదివిన, యూనివర్శిటీ వైస్ చాన్సలర్లు-రిజిస్ట్రార్లకు మాత్రం ఈపాటి జ్ఞానం లేకపోవడమే వింత. తన‘కుల’పతి జగన్‌రెడ్డి సీఎంగా దిగిపోయి..చంద్రబాబు సీఎం అయినా వీసీ రెడ్లు మాత్రం, ఆయనను సీఎంగా అంగీకరించలేకపోవడమే విచిత్రం.‘యూనివర్శిటీలను రెడ్లదర్బార్’గా మార్చిన జగన్‌రెడ్డి జమానా ఇంకా కొనసాగడమే ఆశ్చర్యం.







ఐదేళ్లు కులపిచ్చతో జగన్‌రెడ్డి సర్కారుతో అంటకాగిన అధికారులకు.. చంద్రబాబునాయుడును ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా అంగీకరించేందుకు మనస్కరించడం లేనట్లుంది. ప్రధానంగా రాష్ట్రంలోని అన్ని యూనివర్శిటీలకు.. తన రెడ్లు-



క్రైస్తవులను వైస్ చాన్సలర్-రిజిస్ట్రార్లుగా నింపేసిన జగన్‌రెడ్డి పట్ల సదరు అధికారులు, ఆయన మాజీ అయిన తర్వాత కూడా విధేయత ప్రదర్శిస్తున్నారట. జగన్ ఓడిపోయారన్న పుట్టెడు దుఃఖం నుంచి వర్శిటీ రెడ్డిగార్లు ఇంకా తేరు కోన్నట్లుంది.

నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ వైఎస్ చాన్సలరు-రిజిస్ట్రార్లు ప్రదర్శించే జగన్‌భక్తిని చూసి, కరుడుకట్టిన వైసీపీ కార్యకర్తలు కూడా ఈర్ష్యపడతారు. నాగార్జున యూనివర్శిటీ వీసీగారైతే.. గతంలో గుంటూరుకు చెందిన ఓ మహిళా ప్రొఫెసర్ స్వతంత్ర వైఖరి, ప్రశ్నించే విధానాన్ని తప్పుపట్టారట. జగన్‌రెడ్డి విధానాలపై కవితలతో ధ్వజమెత్తే ఆమె ఘాటు రాతలు, వీసీకి నషాళానికెక్కాయి. కులతత్వంపై ఆమె తిరుగు బాటు ఆయన గారికి నచ్చలేదు. దానితో ఆమె ధిక్కారస్వరం, నాటి సర్కారు సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వరకూ వెళ్లిందట.

దానితో సదరు వీసీ ఆమెను పిలిచి, “మీ సర్కారు వ్యతిరేక ధోరణి మంచిదికాదు. మీరోసారి సజ్జలతో మాట్లాడండి. సారు సీరియస్‌గా ఉన్నార”ని చెప్పారట. దానితో మండిపడిన సదరు మహిళా ప్రొఫెసర్, ‘సజ్జలతో నాకేమీ పనిలేదు. నాతో పని ఉంటే ఆయననే ఫోన్ చేయమనండి’ అని ఘాటుగా చెప్పిం దట. ఇక ఆమెను వేధించడం ప్రారంభించడంతో, ‘జగన్‌రెడ్డి సీఎంగా ఉన్నంతవరకూ నాకు ఈ ఉద్యోగం అవసరం లేద’ని వీఆర్ఎస్ ఇచ్చేశారు.

నాటి ఎంపి రఘురామకృష్ణంరాజును సీఐడీ పోలీసులు వేధించిన సందర్భంలో, ఆమె రాసిన వ్యాసం పాలకులకు కోపం తెప్పించింది. తర్వాత చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ రాసిన మరో వ్యాసం కన్నెర్రకు గురిచేసింది. అదీ అసలు సంగతి! అన్నట్లు.. నాగార్జున వర్శిటీ వీసీ గారు బయట ద్వారం వద్ద, జగన్-సజ్జల నిలెవత్తు కటౌట్లు పెట్టించడంతో పాటు.. యూనివ ర్శిటీని మినీసైజు వైసీపీ ఆఫీసుగా మార్చి, స్వామిభక్తి ప్రదర్శించిన వైనం విమర్శలపాలయింది. దానికితోడు జగన్ జన్మదిన వేడుకను అంగరంగ వైభవంగా నిర్వహించి, జగన్‌రెడ్డి మెప్పు పొందారు.

తాజాగా ఆంధ్రా యూనివర్శిటీలో జగన్ భక్త వీసీ ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ జేమ్స్ స్టీఫెన్ ఇంకా జగన్‌రెడ్డి భజన




బృందంగానే పనిచేస్తున్నారని.. అసలు వారికి చంద్రబాబు నాయుడును, ముఖ్యమంత్రిగా గుర్తించడం ఇష్టం లేదన్నది ఆరోపణ. ఒక్క ఆరోపణ మాత్రమే కాదు. నిజం కూడా.

ఎందుకంటే ఎన్నికల ఫలితాలు వచ్చి, చంద్రబాబు నాయుడు సీఎంగా ప్రమాణస్వీకారం చేసి ఇన్నిరోజులవు తున్నా.. బుధవారం వరకూ సీఎం చంద్రబాబు ఫొటో వీసీ చాంబరులో భూతద్దం పెట్టి వెతికినా కనిపించలేదు. అంటే.. దానర్థం రెడ్డిగారికి, బాబును సీఎంగా చూడటం ఇష్టం లేదన్నమాటే కదా అని విద్యార్థి సంఘాల ప్రశ్న.

అదే తమ ‘కుల’పతి జగన్‌రెడ్డి సీఎంగా ఉన్నన్ని రోజులు, ఆయన నిలువెత్తు చిత్రపటం వీసీ రెడ్డిగారి చాంబరులో మెరిసిపోయేది. తనతో ఎవరు ఫొటో దిగాలన్నా రెడ్డిగారు, తన కులదైవం జగన్‌రెడ్డి ఉన్న చిత్రపటం దగ్గరే నిలబడి దిగేవారు. ఇదీ వీసీ రెడ్డిగారి ‘జగన్నా’మస్మరణ.

అన్నట్లు మొన్నామధ్య జగన్‌భక్త వీసీ రెడ్డిగారిని, చాంబరు నుంచి బయటకు వెళ్లేంతవరకూ విద్యార్థులు విశ్ర మించలేదు. ఇప్పుడు ఈ తాజా జగన్‌భక్త పారాయణం-బాబు వ్యతిరేక వైఖరి తెలియడంతో మళ్లీ రోడ్డెక్కిన విద్యార్థులు, ప్రసాదరెడ్డిని రాజీనామా చేయాలని గళమెత్తారు. విశ్వవిద్యాల యాలను ‘రెడ్ల ఆశ్రమాలు’గా మార్చిన జగన్‌రెడ్డి కులోన్మా దానికి జోహార్లు!

5

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ శుక్రవారం 28, జూన్ 2024

## 35 శాతం స్టాఫ్ గెస్ట్ లెక్చరర్స్‌ను రెన్యువల్ చేయలేదు

- పర్మినెంట్ లెక్చరర్‌లు లేని కళాశాలలు 25
- వ్యాపార ధోరణితో ప్రయివేటు కళాశాలలు
- మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్



**హైదరాబాద్, మహానాడు:**
ఇంటర్, డిగ్రీ కళాశాలలు జూన్ 1 నుండి ప్రారంభం అయ్యాయి. 35 శాతం స్టాఫ్ గెస్ట్ లెక్చరర్స్ ను రెన్యువల్ చేయలేదు. దీంతో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ప్రైవేట్ కళాశాలలకు వెళుతున్నారు. వెంటనే సమస్య పరిష్కారం చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలి. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలి.

పర్మినెంట్ లెక్చరర్‌లు లేని కళాశాలలు 25 ఉన్నాయి. మూడు వేల మంది గెస్ట్ లెక్చరర్ లకు ఉద్యోగ భద్రత లేకపోవడంతో వారు రోడ్డున పడ్డారు. వాళ్లకు జీత భత్యాలు పెంచాలి. తమ హయంలో అనేక ప్రభుత్వ కళాశాలు మంజూరు చేశాము. విద్యార్థి జీవితంలో ఇంటర్ మీడియట్ చాలా కీలకం. ప్రయివేటు కళాశాలలు వ్యాపార ధోరణితో వున్నాయి.



## మౌనమే మేలోయ్!

10% సీట్లు రాకపోతే ప్రతిపక్ష హెూదా ఇవ్వరు అని పార్లమెంటు చరిత్ర తిరగేస్తే అర్థం అవుతుంది. అయితే ఢిల్లీ అసెంబ్లీలో ఇచ్చారు అని మరో వాదన. ఆ సంగతి వదిలేస్తే అధికారంలో ఉన్నప్పుడు నలుగైదుగురిని లాగేస్తే , ప్రతిపక్షం సీటు ఉండదు అని అన్న మాయన్న.. ఇపుడు గబాల్న రూల్ బుక్ గుర్తొచ్చి అలా లేదు అని లేఖ.

అది డిమాండా? రిక్వెస్టా అర్థం కాలేదు. అలాంటి రూల్ ఉన్నట్లు ఒక కాగితం తిప్పుతున్నారు. మా అన్న జగనన్న ఇపుడు ఏదో ఒకటి చే(రా)సి అభాసుపాలు అవడం కన్నా కొత్త ప్రభుత్వానికి కొంత సమయం ఇస్తున్నాం అని మౌనంగా ఉండటం ఉత్తమం.

ఇక తల్లి కాంగ్రెస్ లో పిల్ల కాంగ్రెస్ విలీనం అని గాసిప్స్. ఒక ఫోటో కూడా వదిలారు. ఫోటో Background చూస్తే కర్ణాటక ప్రభుత్వ కార్యాలయంలో ఉన్నట్లు ఉంది. అది ఫేక్ అని అర్థం అవుతుంది. షర్మిలను తప్పిస్తే అనే కారణం చూస్తే ఇక్కడ అధ్యక్షురాలు చెల్లి కింద పనిచేయాలి అనే ఈగో వలప వారిని తప్పించినా భవిష్యత్తులో మరొకరిని నియమిస్తారు. జాతీయ పార్టీ అంటే దీర్ఘకాలం అధ్యక్షులుగా ఒకరే ఉండటం కష్టం విలీనం తర్వాత కనీస విలువ ఉండదు. పైగా కేసులు పెట్టుకుని మోదీని ఎదిరిస్తే మరుక్షణం సిబిఐ ఈడీ యాక్టివ్ అవుతారు. విలీనం చేసి ఏం లాభం ఉంటుంది? విలువ పోగొట్టుకుని మరింత పలుచన అవడం తప్ప. విలీన వార్త సమంజసం అనిపించడం లేదు. నమ్మశక్యంగా లేదు.

ఒకవేళ నిజంగా డికేతో భేటీ అయి ఉంటే తెలంగాణ లో ఉన్న ఆస్తులు కర్ణాటకలో పవర్ ప్రాజెక్టులు ఉన్న దృష్ట్యా రేవంత్ రెడ్డి ద్వారా చర్యలు తీసుకోకుండా వెసులుబాటు కోసం అనుకోవచ్చు. భవిష్యత్తులో పొత్తు మాత్రం అవకాశం ఉండొచ్చు. సింహం సింగిల్ అంటే ఈసారి సింగిల్ డిజిట్. ఇక పేర్ని చెప్పినట్లు గతంలో సోనియాకి లొంగాడా అనే మాట చూస్తే రాష్ట్రపతి ఎన్నిక సమయంలో జైలు నుండి వచ్చి ఓటు వేసి వెళ్ళాక బెయిల్ వచ్చింది అని రూమర్ ఉంది.

కేసులు ఉన్నాయి అనే కారణంతో రాష్ట్ర ప్రయోజనాలు అనే సాకుతో మోదీతో విభేదించకుండా అడక్కుండానే బిల్లులకు మద్దతు. ఇపుడు మోదీ కూడా జగన్ ఓటమికి కృషి చేశారు కాబట్టి పక్కన ఒరిస్సా పట్నాయక్ కూడా ఇక మోదీకి రాజ్యసభ లో మద్దతు ఇచ్చేది లేదు అని తీర్మానం చేశారు.

కాబట్టి మన అన్న కూడా రేపటి స్పీకర్ ఎన్నిక మొదలుకుని భవిష్యత్ బిల్లుల్లో ఎన్డీయేకు మద్దతు ఇవ్వకపోతే జగన్ లొంగేరకం కాదు అని పేర్ని మాటను అంగీకరిద్దాం. అదే సమయంలో కాంగ్రెస్ తో సన్నిహిత సంబంధాలు కోసం మంతనాలు జరిపారు అని కూడా అంగీకరిద్దాం.

- ప్రసాద్

## ముస్లిం మతపెద్దలూ.. ఇప్పుడు జగన్ రెడ్డిని ప్రశ్నించగలరా?

- ముస్లిం సమాజానికి క్షమాపణలు చెబుతారా?
- సంసారానికి, వ్యభిచారానికి ఉన్నంత తేడా
- మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ఫారూఖ్ షుబ్లి

**విజయవాడ:**
టీడీపీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్టే, కూటమి అభ్యర్థులకు ఓటు వేయకండి అని ఎన్నికలకు ముందు మాట్లాడిన సో కాల్డ్ ముస్లిం మతపెద్దలు ఇప్పుడు ఏం సమాధానమిస్తారు.

నిన్న జరిగిన లోక్ సభ స్పీకర్ ఎన్నికలో మా మద్దతు బీజేపీకే, మా ఓటు బీజేపీకే అని వైసీపీ తీసుకున్న నిర్ణయంపై జగన్మోహన్ రెడ్డిని ప్రశ్నించగలరా? ముస్లిం సమాజానికి క్షమాపణలు చెబుతారా? మేము తొలి రోజునుండే ఆంధ్ర రాష్ట్రం లోని రెండు పార్టీలు (టీడీపీ-వైసీపీ) బీజేపీతోనే ఉన్నాయని చెబుతూనే ఉన్నాము.



మేము పొత్తులో ఉన్నామని బహిరంగ ప్రకటన చేసి ఎన్నికలకు వెళ్లేవాళ్లకు, మేము పొత్తులో లేము అంటూ తెరచాటు వ్యవహారాలు నడిపే వారికి చాలా వ్యత్యాసం ఉందని, తెరచాటు వ్యవహారాలతో లోపాయకారి ఒప్పందాలతో వెళ్లే వారు ప్రమాదకరమని మేము చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా బీజేపీకి మద్దతు విషయంలో ఇరు పార్టీల విధానాన్ని గమనిస్తే (టీడీపీ, వైసీపీ) సంసారానికి, వ్యభిచారానికి ఉన్నంత తేడా ఉంది.





## బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లకు పనులు ఎలా అప్పగించారు?

- వైసీపీ వాళ్ళు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా వేదనకు గురి చేశారు
- పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఏడాదిన్నరగా జీతాలు కూడా చెల్లించలేదా?
- ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఆందోళన కలిగిస్తోంది
- అలాంటి కాంట్రాక్టర్లకు బిల్లులు ఏ మేరకు చెల్లించారో నివేదిక ఇవ్వండి
- గ్రామాలవారీగా చేపట్టిన పనుల వివరాలు స్థానిక ప్రజలకు తెలిపేలా బోర్డులు ఏర్పాటు చేయాలి
- పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్షలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**మంగళగిరి, మహానాడు:**
డేటా ఎంట్రీ ఆపరేటర్లు లాంటి చిరుద్యోగులకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించకుండా వైసీపీ ప్రభుత్వం చేసిన నిర్వాకం మూలంగా ఆ చిన్నపాటి ఉద్యోగుల కుటుంబాలు వేదనతో ఉన్నాయి... ఒక్కో విభాగం లెక్కలు చూస్తుంటే వైసీపీ పాలకుల ఆర్థిక అరాచకం ఏ స్థాయిలో ఉందో తెలుస్తోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్., పర్యావరణ, అటవీ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

కచ్చితంగా ప్రతి శాఖలో గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, నిధుల మళ్లింపుపై సమగ్ర నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. గురువారం ఉదయం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో పి.ఆర్. అండ్ ఆర్డీ, ఆర్.డబ్ల్యూ.ఎస్. ఇంజినీరింగ్ విభాగాల సమీక్ష నిర్వహించారు.

సమీక్ష సమావేశం అనంతరం ఉప ముఖ్యమంత్రి బయలుదేరగా క్యాంపు కార్యాలయం వెలుపల వేచి ఉన్నవారిని చూసి వాహనం నిలిపారు.

పి.ఆర్. ఇంజినీరింగ్ విభాగంలో డేటా ఎంట్రీ ఆపరేటర్లుగా పని చేస్తున్న మహిళలు తమకు ఏడాదిన్నరగా జీతాలు చెల్లించడం లేదని కన్నీటి పర్యంతమయ్యారు. తమకు రావలసిన జీతాలు చెల్లించే ఏర్పాటు చేయాలని, ఉద్యోగ భద్రత ఇవ్వాలని కోరారు. ఈ విధంగా బాధపడుతున్నవారు 129మంది ఉన్నామని, పిల్లల చదువులు, కుటుంబ సభ్యుల ఆరోగ్య ఖర్చులకు కూడా ఇబ్బందులుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. వారితో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ 'శాఖాపరమైన సమీక్షలు మొదలుపెట్టి, వివిధ పథకాల అమలు, నిధుల వినియోగంపై నివేదికలు పరిశీలిస్తున్నాము. కచ్చితంగా ఈ అంశాన్ని చర్చిస్తాము' అన్నారు.

### రోడ్లు ధ్వంసమైపోయాయి

సమీక్ష సమావేశంలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగం మొదలుపెట్టిన రోడ్లు, వంతెనల పనులు, వాటికి కేంద్రం నుంచి వచ్చిన నిధులు, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ బంక్ (ఏఐఐబీ) నుంచి సమీకరించిన రుణం.. వాటి వినియోగంపై కూలంకషంగా చర్చించారు.

ప్రధానంగా కేంద్రం అమలు చేసే పి.ఎం.జి.ఎస్.వై., ఆర్.సి.పి.డబ్ల్యూ.., ప్రధానమంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ పథకాల ద్వారా వచ్చిన నిధులు ఏ మేరకు వినియోగించారో చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులు, అందుకు కారణాలను తెలిపే నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రహదారులు పాడైపోయిన తీరుపై చర్చించారు. ఏ మేరకు దెబ్బ తిన్నాయో, ఎంత కాలం నుంచి మరమ్మతులు చేయడం లేదో చెబుతూ, రోడ్ల కోసం కేటాయించిన నిధులను ఏం చేశారో తెలుపుతూ నివేదిక ఇవ్వాలని అధికారులకు స్పష్టం చేశారు. ఏఐఐబీ నుంచి వచ్చిన రుణాన్ని వినియోగించుకోవడంలోనూ గత ప్రభుత్వ వైఫల్యాలను గుర్తించారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారులు వేస్తే ఆ మొత్తాన్ని రీ ఎంబర్స్ చేస్తామని ఏఐఐబీ చెప్పిందని తెలిసి ఉప ముఖ్యమంత్రి ఆశ్చర్యపోయారు.

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం చేపట్టే పనులను సకాలంలో పూర్తి చేయకుండా, నిబంధనలకు విరుద్ధంగా, నాణ్యతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెడుతున్నారా లేదా అని ప్రశ్నించారు. బ్లాక్ లిస్టులో ఉన్నవారికి ఏ విధంగా పనులు అప్పగిస్తున్నారు, ఆ జాబితాలో ఉన్నవారికి బిల్లులు చెల్లింపులు ఎలా చేశారో తెలుపుతూ వివరాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. నాణ్యతా ప్రమాణాలు పరిశీలనకు క్వాలిటీ విభాగాన్ని బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.

పంచాయతీరాజ్ నిధులతో ఏ ప్రాంతంలో ఏ పని చేస్తున్నామో, అందుకు సంబంధించి అనుసరించాల్సిన నాణ్యతా ప్రమాణాలు, బడ్జెట్ వివరాలు ప్రజలకు తెలియచేలా బోర్డులు పెట్టాలనే నిబంధన ఉన్నా ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. కచ్చితంగా ఆ బోర్డులు ఏర్పాటు చేయాలని, శాఖ చేసే పనుల వివరాలు స్థానికులకు తెలియచేయాల"ని ఆదేశించారు.

ఈ సమావేశంలో పి.ఆర్. అండ్ ఆర్.డి. ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆ శాఖ ఈ.ఎన్.సీ. బాలు నాయక్, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## స్పీకర్‌గారూ.. మా పార్టీకి పాత ఆఫీసు ఇవ్వండి

- పార్లమెంట్‌లో పార్టీ కార్యాలయం మార్పు కోసం స్పీకర్‌ను కలిసిన టిడిపి ఎంపీలు

**ఢిల్లీ,మహానాడు:**
పార్లమెంట్ లో గురువారం టిడిపి ఎంపిలందరూ కలిసి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి వినతి పత్రం అందించారు. కొత్త పార్లమెంట్ భవన్ లో ఫస్ట్ ఫ్లోర్ లో తెలుగుదేశం పార్టీకి కేటాయించిన కార్యాలయం చిన్నదిగా వుండటంతో, కొంచెం విశాలమైన స్థలం వున్న గదులు కార్యాలయానికి కేటాయింపు చేయాల్సిందిగా కోరారు.

టిడిపి పార్లమెంట్ పక్ష నేత లావు కృష్ణదేవరాయ ఆధ్వర్యంలో టిడిపి ఎంపీలందరూ కలిసి వెళ్లి స్పీకర్ ఓం బిర్లా వారి విజ్ఞప్తి విన్నవించుకున్నారు. పాత పార్లమెంట్‌లో గతంలో టిటిపికి కేటాయించిన కార్యాలయాన్నే కొనసాగించాల్సిందిగా కూడా అభ్యర్థించారు.



స్పీకర్ ఓం బిర్లాను కలిసిన వారిలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, నంద్యాల ఎంపి ఎంపి బైరెడ్డి శబరి, విజయనగరం ఎంపి కలిశెట్టి అప్పలనాయుడు, అమలాపురం ఎంపి జీ.ఎం. హరీష్ బాలయోగి వున్నారు.

## మహిళా ఉద్యోగులపై రాజకీయ పెత్తనం తగదు

- బెదిరింపుల సంస్కృతిని సమాజం హర్షించదు
- గోపాలపురం నియోజకవర్గ మాజీ ఉప సర్పంచి బెదిరింపుల ఆడియో కలకలం
- మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి

**అమరావతి,మహానాడు:**
ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగుల పట్ల రాజకీయ నేతల పెత్తనం తగదని ఏపీ మహిళా కమిషన్ చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గోపాలపురం నియోజకవర్గం జగన్నాథపురం మాజీ ఉప సర్పంచి స్థానిక సచివాలయ మహిళా ఉద్యోగినిపై ఫోన్ లో బెదిరించిన ఆడియో గురువారం సోషల్ మీడియాలో విస్తృతంగా వైరల్ అయ్యింది. దీనిపై కమిషన్ చైర్ పర్సన్ తీవ్రంగా స్పందించారు.

ఉద్యోగినుల పట్ల అమర్యాదగా వ్యవహరించడం రాజకీయ నేతలకు మంచిది కాదన్నారు. పౌరసేవలకు పనిచేసే కార్యాలయ ఉద్యోగినులను, నేతల ఇళ్లకు రావాలని కోరడం వంటి కొత్త సాంప్రదాయాలను




ప్రోత్సహించ రాదన్నారు. జగన్నాథపురం సచివాలయ ఉద్యోగినికి ఎదురైన ఘటనను మహిళా కమిషన్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు చైర్ పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి తెలిపారు. ఇలాంటి బెదిరింపుల సంస్కృతిని సమాజం హర్షించదన్నారు. ప్రభుత్వ శాఖల ఉద్యోగినులకు రాజకీయాలను పులిమి వేధించే నాయకుల వైఖరిని ప్రతీ ఒక్కరూ తప్పుబట్టాలని ఆమె పిలుపునిచ్చారు.

### సచివాలయాల్లోనూ అంతర్గత ఫిర్యాదుల కమిటీలు

అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామ స్థాయి సచివాలయాల్లోనూ మహిళా ఉద్యోగులపై వేధింపులకు సంబంధించి ఫిర్యాదుల పెట్టెలు పెడతామన్నారు. వాటి ద్వారా అందే ఫిర్యాదులపై లోకల్ కంప్లైంట్స్ కమిటీ (ఎల్ సీసీ), అంతర్గత ఫిర్యాదుల కమిటీ విచారించి చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఆయా కమిటీలను జిల్లా కలెక్టర్లు పర్యవేక్షిస్తారని... ఇకనుంచి కలెక్టరేట్ కార్యాలయాల్లోనూ మహిళా కమిషన్ తరపున జిల్లాస్థాయి సమీక్షలు జరపనున్నట్లు కమిషన్ చైర్‌పర్సన్ గజ్జల వెంకట లక్ష్మి వెల్లడి చేశారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
6
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024

## గద్దె మీద కూర్చుండబెట్టే రోజుత్వరలోనే వస్తుంది

- తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు
- ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు
- కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్ర లోకి వెళితే అర్థమౌద్ది
- పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



ఎర్రవెల్లి,మహానాడు:

తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యం కోసం ప్రారంభమైన 15 ఏండ్ల ఉద్యమ ప్రయాణం గమ్యాన్ని చేరుకుని, తిరిగి స్వయంపాలన అనే గమనంలో దేశానికే ఆదర్శవంతమైన పాలననందిస్తూ స్వరాష్ట్రంగా పదేండ్ల అనతికాలంలోనే మరో ఉదాత్తమైన లక్ష్యాన్ని చేరుకున్నదని, ఉద్యమం తో పాటు పాలనలో తెలంగాణ కోసం సాగిన తన 25 ఏండ్ల ప్రజా ప్రస్థానం ఇక్కడితో ఆగిపోలేదని, అయిపోలేదని మరెన్నో గొప్ప లక్ష్యాలను చేరుకుంటూ ముందుకు సాగాల్సివున్నదని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు.

ఆరు దశాబ్దాలపాటు దిక్కు మొక్కు లేక ఒక అదెరువు లేక కొట్టుమిట్టాడిన తెలంగాణ ను దరికి చేర్చేందుకు, నాడు ఉద్యమ కేతనమై ఎగిరిన గులాబీ జెండా రెప రెపలు., తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసె దాకా, కాంగ్రెస్ పాలనలో అన్ని రంగాల్లో ఆగమై తున్న తెలంగాణ ను అక్కున చేర్చుకుని మల్లా గాడిలో పెట్టేదాకా, కొనసాగుతూనే ఉంటుందని కేసీఆర్ పునరుద్ఘాటించారు. తనను కలిసేందుకు ఎర్రవెల్లి నివాసానికి వందలాదిగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి కేసీఆర్ ప్రసంగించారు.

ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ" తెలంగాణ సాధన అనే మహోన్నత లక్ష్యాన్ని సాధించిన. అంతటి ఉదాత్తమైన లక్ష్యం కోసం ఎన్నో పదవులను త్యాగం చేసిన చరిత్ర మనది. తెలంగాణ సాధించిన ఘనత కన్నా నాకు సీఎం పదవి అనేది పెద్ద విషయం కాదు.." అని పునరుద్ఘటించారు. "తెలంగాణ సాధించేనాటికి మనది సమైక్యపాలనలో దిక్కు మొక్కు లేని పరిస్థితి. సాగునీరు తాగునీరు కరెంటు వంటి అనేక కీలక వసతులను కల్పించుకున్నాం. తీర్చిదిద్దుకున్నాం. పదేండ్ల అనతి కాలంలోనే తెలంగాణలో అద్భుతమైన ప్రగతిని సాధించుకున్నాం. ఇటువంటి కీలక సమయంలో వచ్చిన ఎన్నికల్లో ప్రజలు ఊహించని తీర్పునిచ్చారు. కొన్ని కొన్ని సార్లు ఇట్లాంటి తమాషాలు జరుగుతుంటాయని చరిత్ర లోకి వెళితే అర్థమౌద్ది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అలవిగాని హామీలను నమ్మి ప్రజలు అనూహ్యంగా మోసపోయారు. "పాలిచ్చే బర్రెను వొదిలి దున్నపోతును తెచ్చుకున్నట్టు అయింది" అని పల్లెల్లో ప్రజలు బాధపడుతున్నారు" అని కేసీఆర్ వివరించారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిన అనేక పథకాలు తమకు అందట్లేవని ప్రజలు ఆందోళన చెందుతున్నారని కేసీఆర్ అన్నారు. సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్, రైతు బంధు అందట్లేవన్నారు. తాగునీరు, సాగునీరు,విద్యుత్ సరఫరా కాట్లేవన్నారు. ఇవన్నీ ప్రజల మనసుల్లో రికార్డ్ అవుతున్నాయని తెలిపారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం ఎంతో కష్టపడి దరికి తెచ్చిన తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలో దారి తప్పిందని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఎటువంటి ఆందోళన చెందవద్దని కార్యకర్తలకు కేసీఆర్ భరోసా ఇచ్చారు.

"తెలంగాణ కోసం సాగిన మన 25 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణం ఆగలేదు,అయిపోలేదు. నాడు ఎన్టీఆర్ ని తిరిగి ఎట్లైతే ప్రజలు గద్దె మీద కూర్చోబెట్టారో, అంతకన్నా గొప్పగా బిఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరిగి ఆదరిస్తారని., అంతకంటే రెట్టింపు మద్దతుతో మనలను గద్దె మీద కూర్చుండ బెట్టే రోజు త్వరలోనే వస్తుందని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ అధినేత ప్రకటించారు.

బిఆర్ఎస్ పార్టీకి బుల్లెట్ల వంటి కార్యకర్తలున్నారని, వారినే నాయకులుగా తీర్చిదిద్దుకుందామని సందర్శకుల చప్పట్ల నడుమ ప్రకటించారు. బిఆర్ఎస్ పార్టీ బీ ఫార్మ్ ఇచ్చి అవకాశమిస్తే ఎవరైనా సిపాయిలుగా తయారౌతారని కేసీఆర్ తెలిపారు. ప్రజల్లో చైతన్యం వచ్చి తమకు కాంగ్రెస్ ద్వారా జరిగిన మోసాన్ని గుర్తించి తిరిగి బిఆర్ఎస్‌ను ఆదరిస్తారని, అప్పటిదాకా ఓపికతో ప్రజాసమస్యల పైన దృష్టి సారించాలని, పట్టుదలతో ప్రజల నడుమనే జీవిం చాలని కార్యకర్తలకు అధినేత పిలునిచ్చారు.

ఇందుకు సంబంధించి ఆయా నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఇంచార్జీలకు ఇచ్చిన సమయం మేరకు అధినేతతో నియోజక వర్గాల వారీగా వరుస సమావేశాలు కొనసాగనున్నాయి. ఇందులో భాగంగా తమ అధినేతను కలిసేందుకు అభిమానులు పార్టీ కార్యకర్తలు ఎర్రవెల్లి నివాసానికి చేరుకున్నారు.

ముందస్తు సమాచారం మేరకు ఆర్మూర్,హుజూరాబాద్ నియోజక వర్గాలకు చెందిన నేతలు కార్యకర్తలు వందలాదిగా ఎర్రవెల్లి లోని కేసీఆర్ నివాసానికి తరలివచ్చారు.

తనను కలిసేందుకు వచ్చిన ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారితో కేసీఆర్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు జహంగీర్, దుండిగల రాజేందర్, చైర్మన్లు, సర్పంచులు, తదితర ముఖ్యనేతలు పాల్గొన్నారు.





## ఎన్నికల వరకే రాజకీయం

- అందరి సహకారంతో మాచర్ల అభివృద్ధి
- మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మనందరెడ్డి

మాచర్ల,మహానాడు:

ఎన్నికల వరకే రాజకీయాలని, అనంతరం అందరూ కలిసి మాచర్ల పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు భాగస్వాములు కావాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పిలుపునిచ్చారు.

మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘం మున్సిపల్ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన సాధారణ సమావేశానికి హాజరై .. పేదవాడి ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ మరమ్మత్తులకు మరియు 1వ వార్డు నుంచి 31వ వార్డు వరకు మున్సిపాలిటీ వాటర్ పైపు లేని పట్టణ శివారు ప్రాంతాలకు వాటర్ ట్యాంకుల ద్వారా నీరు అందించే ఈ రెండు అంశాలను కౌన్సిల్‌తో కలసి ఆమోదించారు.

అనంతరం కౌన్సిల్ సభ్యులు ప్రతిపాదించిన కొన్ని అంశాలపై కమిటీ ద్వారా చర్చించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. మాచర్ల పట్టణం లోనే డెంగ్యూ వ్యాధి అధిక కేసులు నమోదు వస్తున్నాయని తన దృష్టికి వచ్చిందని సానిటరీ విభాగం వారు దోమలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ని కోరారు.

అతి త్వరలోనే బుగ్గ వాగు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం ద్వారా పట్టణంలోని ప్రతి ఇంటికి పైపులైన్ ద్వారా మంచి నీటిని అందిస్తామన్నారు మాచర్ల పట్టణానికి వెల్దుర్తి మాచర్ల మండలం దుర్గి,రెంటచింతల మండలాల నుండి అత్యధిక సంఖ్యలో మహిళలు తమ కుటుంబాల కోసం వస్తూ ఉంటారని , వారికి కనీస మరుగుదొడ్లు లేవని వాటి దృష్టిలో ఉంచుకొని వీలైనంత తొందరలో పట్టణంలో మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు.

కౌన్సిల్ సమావేశం అనంతరం కౌన్సిలర్లు మొత్తం జూలకంటి బ్రహ్మానందరెడ్డిని గజమాలతో సత్కరించి కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోళ్లను కాంగ్రెస్ పార్టీ వెంటనే నిలిపేయాలి

- సింగరేణి తెలంగాణ కొంగు బంగారం, దీన్ని ప్రైవేటుపరం కానివ్వం
- పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హెూదా ఇవ్వాలి
- ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలి
- బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పాలి:
- బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర



ఢిల్లీ,మహానాడు:

తమ బీఆర్ఎస్ నుంచి గెల్చిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీ కొనుగోలు చేయడం చేయడం తీవ్ర అభ్యంతరకరమని, ఇటువంటి అప్రజాస్వామిక పద్ధతులకు వెంటనే స్వస్తి చెప్పాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర డిమాండ్ చేశారు.పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించమని,అందుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమని మేనిఫెస్టోలో పేర్కొని, దానికి విరుద్ధంగా వ్యవహరించడం ఆక్షేపణీయమన్నారు.

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పార్లమెంట్ ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించిన తర్వాత బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ కే.ఆర్.సురేష్ రెడ్డి,సహచర ఎంపీ డాక్టర్ బండి పార్థసారథి రెడ్డితో కలిసి పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ఢిల్లీలో విలేకరులతో మాట్లాడారు.

తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి సాగునీటి పథకానికి జాతీయ హెూదా కల్పించి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సింగరేణి తెలంగాణ కొంగు బంగారం అని,తమ రాష్ట్రానికిదే గొప్ప ఆదాయవనరు అని, దీన్ని ప్రైవేటుపరం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఎంపీ వద్దిరాజు స్పష్టం చేశారు.దీన్ని ప్రైవేటుపరం చేయాలనే ఆలోచనలు,కుట్రలను తమ నాయకులు కేసీఆర్ భగ్నం చేశారని,ఈ గనుల పరిరక్షణకు పోరాడామని, అవసరమయితే ఇక ముందు కూడా పోరాడుతామన్నారు.

గనుల మంత్రిగా ఉన్న తెలంగాణ బిడ్డ కిషన్ రెడ్డి తగు చొరవ తీసుకుని బయ్యారంలో ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పే విధంగా వెంటనే చర్యలు చేపట్టాలని ఎంపీ రవిచంద్ర కోరారు. బయ్యారం,పక్కనే ఛత్తీస్గఢ్ రాష్ట్రం బైలదిల్లలో సమృద్ధిగా ఉన్న ఇనుప ఖనిజాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉక్కు కర్మాగారం నెలకొల్పితే యువతకు ఉద్యోగావకాశాలు బాగా పెరుగుతాయని, తెలంగాణ మరింత అభివృద్ధి చెందుతుందని వివరించారు.

ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ రవిచంద్ర డిమాండ్ చేశారు.తెలుగు రాష్ట్రాల నుంచి కేంద్ర మంత్రులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డి,బండి సంజయ్, రాంమోహన్ నాయుడు, చంద్ర శేఖర రావులకు ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు తెలిపారు





## నిష్పక్షపాత జర్నలిజం విలువల నదీ ప్రవాహం రామోజీ

- ప్రభుత్వానికీ ప్రజలకీ మధ్య వారధిలా చివరి వరకు పని చేశారు
- ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తపించిన మేరునగం
- నమ్మిన దారిలో నిజాయతీగా వెళ్ళమని రామోజీరావు చేసిన సూచనలు నాకు ఇప్పటికీ గుర్తే
- గత ప్రభుత్వంలో ఎన్ని బెదిరింపులు వచ్చినా వెరవలేదు
- జర్నలిస్టులకు ఆయన ప్రయాణం ఓ మార్గదర్శకం
- పద్మ విభూషణ్, ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ రామోజీరావు సంస్మరణ సభలో ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

విజయవాడ,మహానాడు:

'ప్రజా క్షేమం, ప్రజా అవసరం, ప్రజల అభ్యున్నతి ధ్యేయంగా నిష్పక్షపాతంగా పాత్రికేయ ప్రమాణాలు పాటించిన మహనీయుడు రామోజీరావు. పాలనాక్షేత్రంలో ఏం జరుగుతుందో ప్రజాక్షేత్రానికి కళ్లకు కట్టినట్లుగా చూపించే ఆయన జర్నలిజం విలువలు తరతరాల జర్నలిస్టులకు స్ఫూర్తిదాయకమ'ని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి మంత్రి, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక శాఖా మాత్యులు కొణిదల పవన్ కళ్యాణ్ అన్నారు.

పద్మ విభూషణ్, ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మెన్ రామోజీరావుకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున గురువారం విజయవాడలో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ పాల్గొని రామోజీరావుకి ఘనంగా నివాళులు అర్పించారు. పవన్ కళ్యాణ్‌కి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ స్వాగతం పలికారు. అనంతరం రామోజీరావు జీవితంలోని ముఖ్యఘట్టాలతో కూడిన ఆర్ట్ గ్యాలరీని తిలకించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి రామోజీరావు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఈ సంస్మరణ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. "2019లో రామోజీరావుతో కలిసి సుదీర్ఘంగా మాట్లాడే అవకాశం చిక్కింది. నమ్ముకున్న దారిలో ప్రజా క్షేత్రంలో ఏమైనా సరే నిజాయతీగా ముందుకు వెళ్లమని ఆయన సూచించిన మాటలు ఇప్పటికీ నాకు గుర్తు. ఈ దేశానికి నిష్పక్షపాతమైన జర్నలిజం ఎంత అవసరమో, ప్రజాస్వామ్య విలువలు కాపాడడానికి ఆయన ఎంత ఆలోచిస్తున్నారో ఆయన మాటల్లో అర్థమైంది.

ప్రభుత్వంలో ఏం జరుగుతుందో ప్రజలకు పూర్తి స్థాయిలో పారదర్శకంగా తెలియజెప్పాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. పాలకులు చెప్పే విషయాలు అంతే నిష్పక్షపాతంగా ప్రసార మాధ్యమాలు ప్రజలకు తెలియజేయాలి అన్నది ఆయన ఆకాంక్ష. ప్రభుత్వంలో తప్పు జరిగితే దానిని సూటిగా ప్రజలకు చెప్పడం కూడా ప్రసార మాధ్యమాల బాధ్యతగా భావించారు. జర్నలిజం విలువలు పూర్తిగా పాటిస్తూ తప్పును తప్పుగా చూపడంలో రామోజీరావు ఎన్నో విలువలు పాటించేవారు.



తరతమ బేధం లేకుండా తప్పు జరిగితే ఎంతటి వారినైనా కలంతో ప్రశ్నించే జర్నలిస్టులను తయారు చేశారు. ఆయన స్ఫూర్తి నిత్యం ప్రజ్వరిల్లేలా నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయాలి. ప్రభుత్వంలో సూక్ష్మమైన విషయాలను సైతం జరుగుతున్న అవినీతి తంతును సైతం ప్రజలకు చూపించడంలో రామోజీరావు ది విభిన్నమైన శైలి. ఆయన దేనికి వెరవకుండా, భయపడకుండా చేసిన అక్షర ప్రయాణం ఎప్పటికీ చిరస్థాయిగా గుర్తుండిపోతుంది.

### ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి చివరి వరకు తపనపడ్డారు

గత ప్రభుత్వంలో చేసిన తప్పులను పూర్తి స్థాయిలో ప్రజలకు అందించడంలో రామోజీరావు దేన్నీ లెక్క చేయకుండా ముందడుగు వేశారు. గత ప్రభుత్వంలో ఎన్నో వేధింపులు, బెదిరింపులు, దాడులకు వెరవకుండా అక్షర ప్రయాణాన్ని ముందుకు సాగించారు. ఓ వైపు జర్నలిజాన్ని, మరో వైపు వ్యాపార సామ్రాజ్యాన్ని ఉన్నతంగా నడిపారు.

గత ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరించి ఆయనపై రకరకాలుగా దాడులు చేసినా ఏమాత్రం ఆయన పట్టించుకోకుండా ముందుకు కదిలిన తీరు నిజంగా ఓ సాహసం. ప్రజాస్వామ్య పరిరక్షణకు 2024లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రావాలని బలంగా కోరుకున్న రామోజీరావు కూటమి ప్రభుత్వ విజయాన్ని జీవిత అంత్య దశలో ఒక రోజంతా ఆనందంగా అనుభవించి కన్నుమూయడం ఈశ్వరేచ్ఛ. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాష్ట్రంలో బలమైన ప్రజా ప్రభుత్వం రావాలన్నది ఆయన ఆకాంక్ష. అది జరిగిన తర్వాతే ఆయన పరలోకాలకు తరలి వెళ్లడం ఆయన బలమైన సంకల్పానికి సంకేతం.

### సమాచార హక్కు చట్టం విలువ అందరికీ తెలియాలని తపించారు

సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పాలనలో ఏం



జరుగుతుందో తెలుసుకునే అవకాశం లభించింది. ప్రభుత్వంలో ఏం జరుగుతుందో ప్రజలు తెలుసుకునే విధంగా తీసుకువచ్చిన చట్టాన్ని ప్రజలందరూ తెలుసుకోవాలి అనే విధంగా ఆయన తన ఈనాడు పత్రిక, ఈటీవీల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

గొప్ప చట్టం అందరికీ ఉపయోగపడాలి, ప్రజల్లో అవగాహన రావాలి అని తపించారు. సమాచార హక్కు చట్టం మీద ప్రత్యేకంగా ఒక ఉద్యమం లాంటిది నడిపారు. ఈనాడు – ఈటీవీ కేంద్రంగా సమాచార హక్కు చట్టం ప్రజలకు పూర్తిస్థాయిలో అవగతం అయ్యేలా ఆయన ప్రత్యేకంగా కృషి చేశారు.

రామోజీరావు ఓ చైతన్య ప్రవాహం. అక్షరాలను వాగులుగా, వంకలుగా చేసి ఆయనలో నింపుకొన్న గొప్ప జీవనది. అది ఎన్నో మైళ్ళు స్ఫూర్తి ప్రయాణం చేసి మన రాష్ట్రంలో తరగని చైతన్య సిరులను నింపింది. రామోజీరావు లాంటి గొప్ప దార్శినికుడి జాడలో మనమంతా నిజాయితీ, నిబద్ధత, నిష్పక్షపాతం అనే సుగుణాలతో ముందుకు సాగాలని అప్పుడే ఆ మహానుభావుడికి నిజమైన నివాళిగా భావిస్తున్నాను" అన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024

# విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని సహించొద్దు

- సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే డా.చదలవాడ ఆగ్రహం
- పట్టణంలోని బరంపేట వార్డు సచివాలయం ఆకస్మిక తనిఖీ
- మధ్యాహ్నం వరకు సిబ్బంది అందుబాటులో లేకపోవడంపై మండిపాటు
- నిర్లక్ష్యంగా వ్యవహరించే సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు



**నరసరావుపేట,మహానాడు:** ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాల్సిన వార్డు సచివాలయ సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోవద్దని నరసరావుపేట ఎమ్మెల్యే డా.చదలవాడ అరవింద బాబు ఆదేశించారు.పట్టణంలోని బరంపేట వార్డు సచాలయాన్ని ఆకస్మికంగా తనఖీ చేశారు.ఆ సమయంలో సిబ్బంది లేకపోవడం పై మండిపడ్డారు.రికార్డుల్ని పరిశీలించి ప్రతి రోజూ సిబ్బంది గైర్హాజరవ్వడాన్ని చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థ ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలా అని ప్రశ్నించారు.విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండే సిబ్బంది పై తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు.అలాంటి వారిని ఉపేక్షిస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని,ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోనన్నారు.మున్సిపల్ కమిషనర్‌ను పిలిపించి సమస్యను వివరించారు.తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. మరోసారి ఇలా జరిగినట్లు తెలిస్తే తీవ్ర చర్యలుంటాయని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే డా.చదలవాడ పేర్కొన్నారు.

## రైల్వే పనులు పూర్తి చేసేందుకు
# సహకరించండి : పెమ్మసాని

- కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు డాక్టర్ పెమ్మసాని వినతి
- గుంటూరు ట్రాఫిక్ సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రికి వివరణ



**గుంటూరు, మహానాడు:** 'గుంటూరు ప్రజల ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మీ సహకారం కావాలి.' అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కోరారు. కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను ఆయన కార్యాలయంలో డాక్టర్ పెమ్మసాని గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా పెమ్మసానిని అశ్విన్ వైష్ణవ్ ఆత్మీయంగా ఆహ్వానించారు. స్థానిక నేపథ్యాలు, పరిస్థితులపై ఇరువురు కాసేపు చర్చించుకున్నారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ప్రజలు ఏళ్ల తరబడి పలు సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని కేంద్ర రైల్వే మంత్రికి వివరించారు. ముఖ్యంగా రైల్వే పనులు పెండింగ్ పడటం వల్ల ప్రజానీకం, రైతాంగం తీవ్రంగా సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ క్రమంలో రైల్వే సంబంధిత పనులను పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం తోడ్పాటును అందించాలని ఆయన కోరారు. పెండింగ్ పనులపై అశ్విన్ వైష్ణవ్ వివరణ కోరగా పలు ప్రాజెక్టులను, ఆయా ప్రాంతాల్లో ప్రజలు పడుతున్న ఇక్కట్లను గురించి పెమ్మసాని సవివరంగా తెలియజేశారు. ప్రాజెక్టులు, పెండింగ్ నిధులను గురించి తెలుసుకున్న అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో దేశానికి, దేశ ప్రజలకు సేవ చేసేందుకు కట్టుబడి ఉంటామని, సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్ వైష్ణవ్ తెలియజేశారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ స్కూలులో ప్రవేశాలకు ఆహ్వానం




**చల్లపల్లి, మహానాడు:** చల్లపల్లి మండలం పాగోలులో ఉన్న ఎన్టీఆర్ హైస్కూలులో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ఏడాది 6,7 తరగతుల్లో చేరే ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 29వ తేదీ మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ నిర్వహించే ప్రవేశ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. తద్వారా ఎంపికైన విద్యార్థినీ, విద్యార్థులను డే స్కాలర్సుగా 6,7 తరగతుల్లో ఉచిత విద్య అందిస్తామని తెలిపారు. కావున అర్హత కలిగిన విద్యార్థిని, విద్యార్థులు సకాలంలో వచ్చి పరీక్షకు హాజరు కావాలని కోరారు.

## మహిళపై అత్యాచారం చేసిన కేసులో
# సంచలన తీర్పు

- నిందితుడికి పది సంవత్సరాల కఠిన శిక్ష
- 53,000/- వేల రూపాయల భారీ జరిమానా
- నిందితుడి జరిమానా బాధితురాలికి నష్టపరిహారం కింద చెల్లించాలి..
- సంచలన తీర్పు చెప్పిన జిల్లా జడ్జి

**గుంటూరు, మహానాడు:** గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసు స్టేషన్ పరిధిలో 2020 సంవత్సరంలో జరిగిన మహిళా పట్ల అసభ్యకరంగా ప్రవర్తన మరియు సదరు మహిళపై అత్యాచారం చేసిన కేసులో ముద్దాయి అయిన తాతపూడి అనిల్ కుమార్ ఏ అనిల్ తండ్రి ప్రభుదాస్ అనే అతనికి పది సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు, 53,000/- వేల రూపాయల జరిమానా విధించి సంచలన తీర్పు ఇచ్చిన గుంటూరు 5 వ అదనపు జిల్లా జడ్జి కేసులో నిందితుడి జరిమానా డబ్బును బాధితురాలికి నష్ట పరిహారం క్రింది ఇవ్వాలని తీర్పు వెలువరించిన గౌరవ న్యాయస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డి.జి.పి అదేశాలను అనుసరించి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న ప్రయారిటీ కేసుల నందు కోర్టులో ట్రయిల్‌కు వచ్చి కన్విక్షన్ పడేంత వరకూ ఉన్నతాధికారులు ప్రతీ కేసును కన్విక్షన్ పడే వరకూ పూర్తి మోనటరింగ్ చేయాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ తెలిపారు.

ఈ రోజు గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీసు స్టేషన్‌లో 2020 సంవత్సరంలో Cr.No 117/2020 నందు SC No 370/2020, U/S 376,342,354-C,354-D,506,365 IPC ప్రకారం వచ్చిన రిపోర్ట్‌ను కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసినట్లు కోర్టు విచారణ ముగిసిన తర్వాత ముద్దాయి తాతపూడి అనిల్ కుమార్ ఏ అనిల్ తండ్రి ప్రభుదాస్ కు 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.53,000/- జరిమానా, గుంటూరు 5 అదనపు జిల్లా జడ్జి ముద్దాయికి జైలు శిక్ష తీర్పు ఇవ్వడం జరిగింది.



పై కేసులో ముద్దాయి కన్విక్షన్ పడుటలో పి.పి కృష్ణ కేసు ట్రయిల్ జరగడంలో పురోగతి చూపించి ప్రాసిక్యూషన్ తరుపున వాదనలు వినిపించారు. అదే విధంగా కేసు ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అప్పటి తాడేపల్లి సి.ఐ శ్రీ మల్లిఖార్జున రావు దర్యాప్తు అధికారిగా పనిచేశారు.

కేసుల విషయంలో క్రమం తప్పకుండా స్టేషన్ ఇన్స్పెక్టర్లు పి పి లతో ప్రాసిక్యూషన్ వారితో తరచూ మాట్లాడుతూ ఉండాలని, ప్రతీ నెలా కన్విక్షన్ పెరుగుదల కనిపించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపిఎస్ ఆదేశించారు.

# ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి..

**- ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



**వినుకొండ,మహానాడు:** ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. వినుకొండ ఆర్టిసి డిపోను గురువారం ఉదయం ఆయన సందర్శించి పరిసరాలను పరిశీలించారు. అధ్వానంగా, దుర్గంధం వెదజల్లుతున్న మరుగుదొడ్లు నిర్మించాలని, దెబ్బతిన్న ప్లాట్ఫామ్ బండ పరుపు, ఆర్టీసీ కార్యాలయానికి మరమ్మత్తులు చేయించాలని, కాలం చెల్లిని బస్సులను తొలగించి, వాటి స్థానంలో నూతన బస్సు సర్వీసులను వేయించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆదేశించారు. ఎమ్మెల్యేతో పాటు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, ఆర్టీసీ RM శ్రీనివాసరావు, DM ఆంజనేయ నాయక్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిక్కిన 'చిరుత'



**ప్రకాశం,మహానాడు:** ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం దేవానగరం సమీపంలో ఫారెస్ట్ అధికారులు చిరుతను పట్టుకున్నారు. దాదాపు 24 గంటలు ఫారెస్ట్ అధికారులు రిస్క్ ఆపరేషన్ నిర్వహించి చిరుతను బంధించారు. ఈ ప్రాంతంలో ఒక మహిళ మృతికి కూడా ఈ చిరుత కారణమవడం ఆ ప్రాంతంలో ప్రజలు భయాందోళన గురైన నేపథ్యంలో ఫారెస్ట్ అధికారులు 24 గంటలు నిర్విరామంగా కృషిచేసి చిరుతను పట్టుకోగలిగారు. దీంతో అటు ఫారెస్ట్ అధికారులు ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.



**గుంటూరు, మహానాడు:** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్చిన హామీ మేరకు జూలై 1వ తేదీ ఉదయం 6.00 గంటల నుంచే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ (7000 రూపాయలు) పంపిణీ చేయాలని గుంటూరు క్యాంపు కార్యాలయంలో సంబంధింత అధికారులతో సమావేశమైన వేమూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు

# నిఘా దళపతిగా లడ్డా?

- ఐజీ స్థాయికి ఇంటలిజన్స్ చీఫ్ హెూదా
- గతంలో ఐజీ హెూదాలోనే పనిచేసిన శివశంకర్, మహేందర్‌రెడ్డి, మనీష్
- సిన్సియర్ అధికారిగా లడ్డాకు పేరు
- జగన్ వచ్చిన తర్వాత కేంద్ర సర్వీసుకు
- నిఘా దళపతిగా తిరిగి ఏపీకి
- తెలుగు అధికారికి అవకాశం ఇవ్వరా?
- తెలుగు అధికారి ఉంటే ఎక్కువ ఫలితాలు

(మార్తి సుబ్రహ్మణ్యం)

జగన్ సీఎం అయిన తర్వాత కేంద్ర సర్వీసులోకి వెళ్లిన ఐజి లడ్డా తిరిగి ఏపీకి వస్తున్నారు. ఆమేరకు ప్రభుత్వం ఆయనను, ఇంటలిజన్స్ చీఫ్‌గా నియమించనున్నట్లు సమాచారం. ఇప్పటి వరకూ ఏడీజీ స్థాయిలో ఉన్న ఇంటలిజన్స్ చీఫ్ హెూదాను, ఇకపై ఐజీకి తగ్గించనున్నారు.

నిజానికి ఉమ్మడి రాష్ట్రంలో ఈ హెూదాలో ఐజీలే పనిచేశారు. శివశంకర్, మహేందర్‌రెడ్డి, ఇటీవలి కాలంలో మనీష్ కుమార్ సిన్హా తదితరులు, ఐజీ హెూదాలో ఇంటలిజన్స్ బాసులుగా పనిచేశారు. ఆ తర్వాతనే వారికి ఏడీజీ పదోన్నతులు లభించాయి. ఇప్పుడు మళ్లీ ఇంటలిజన్స్ చీఫ్‌గా ఐజీ రానున్నారు.

రాజస్థాన్‌కు చెందిన లడ్డాకు సిన్సియర్ అధికారిగా పేరుంది. ఉమ్మడి రాష్ట్రంలో పలు జిల్లాల్లో పనిచేసిన అనుభవం ఉంది. నేరస్తులపాలిట సింహస్వప్నంగా నిలిచిన రికార్డు కూడా ఉంది. రాజకీయ ఒత్తిళ్లకు లొంగని అధికారిగా పేరుంది. అలాంటి అధికారికి ఇంటలిజన్స్ చీఫ్ పదవి ఇవ్వడం మంచిదేనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అయితే.. ఆ పదవికి అర్హులైన తెలుగు ఐపిఎస్ అధికారులున్నందున, వారిలో ఒకరిని ఎంపిక చేసుకుంటే బాగుంటుందన్న అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. దానివల్ల ఎక్కువ ఫలితాలు వస్తాయన్నది పోలీసు అధికారుల అభిప్రాయం. ఎందుకంటే ఇంటలిజన్స్ చీఫ్ హెూదా విధులకు ఇప్పుడు అర్థం మారింది. రాష్ట్రంలో పరిస్థితులు రాజకీయ వాతావరణంతో నిండిపోవడంతో, దానిని సునిశిత దృష్టితో పరిశీలించడం తెలుగు అధికారికే సాధ్యమవుతుందన్న అభిప్రాయం కూడా లేకపోలేదు.

ఇప్పుడు నిఘా దళపతులకు, పబ్లిక్ రిలేషన్ మెయింటెయిన్ చేయడం ప్రధానం. మీడియాతో సత్సంబంధాలున్న వారికి, సహజంగా సమాచారం ఎక్కువగా లభిస్తుంది. గతంలో ఏబీ వెంకటేశ్వరరావు ఏడీజీ హెూదాలో ఇంటలిజన్స్



చీఫ్‌గా ఉన్నప్పుడు.. మీడియా ప్రతినిధుల ద్వారా ఎక్కువ సమాచారం రాబట్టి, ప్రత్యామ్నాయ చర్యలు సూచించేవారు. తెలుగువాడు కావడం ఆయనకు లాభించింది. లౌక్యం, సమయస్ఫూర్తి, సహనం, సమాచారం రాబట్టే నేర్పు.. ప్రధానంగా సీఎంకు బ్రీఫింగ్‌లో ఆయనకు నచ్చేవి చెప్పే లక్షణాలు, ఇంటలిజన్స్ చీఫ్‌కు ఉండాలి.

కొంతమంది సీఎంలు నిఘా దళపతులు చెప్పేవి వింటారు. మరికొందరు సీఎంలు ఫలానా వివరాలు కావాలని అడుగుతుంటారు. మరికొందరికి ఎంతవరకూ అవసరమో అంతే సమాచారం ఇవ్వాలి. ఇవన్నీ లౌక్యంపైనే ఆధారపడి పనిచేయాల్సి ఉంటుందని, ఒక సీనియర్ ఐపిఎస్ అధికారి విశ్లేషించారు. లడ్డా సిన్సియర్ అధికారి అయినప్పటికీ, తెలుగువాడు కాకపోవడం, కొంత మైనస్ పాయింట్ కావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024




తెలుగుజాతి ముద్దుబిడ్డ, అక్షర యోధుడు, ఆదర్శ పారిశ్రామిక వేత్త, సమాజ సేవకుడు, ఈనాడు-ఈటీవీ సంస్థల అధిపతి దివంగత చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న మాజీ ఎంపి కంభంపాటి రామమోహన రావు, మంత్రి పార్థసారథి, ఇతర నేతలు

## వైఎస్ఆర్‌సిపికి డాక్టర్ టీవీ రావు రాజీనామా

**గుంటూరు27 జూన్,మహానాడు:**

ప్రముఖ వ్యాపారవేత్త సమాజ సేవకుడు సీనియర్ రాజకీయ నాయకులు డాక్టర్ టీవీ రావు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నకు గురువారం రాజీనామా ప్రకటించారు. తన వ్యక్తిగత కారణాలు చేత ఈ పార్టీ నకు రాజీనామా చేస్తున్నట్లు ఆయన మీడియాకు వివరించారు. ఏపీ స్టేట్ గ్రూప్ వన్ అధికారిగా పనిచేసిన ఆయన స్వచ్ఛంద పదవి విరమణ చేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 2004 గుంటూరు పశ్చిమ నియోజక వర్గం నుంచి పోటీ చేశారు.



దాక్షిణ్య మానసిక వికలాంగుల సంస్థలను నెలకొల్పి గత మూడు దశాబ్దాలు గా మానసిక వికలాంగులకు సేవలను అందిస్తున్నారు. పేద ప్రజల కొరకు లెక్కకు మించి ఉచితంగా రక్తదాన శిబిరాలు, వేలాదిమందికి ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించారు.



రాష్ట్ర డీజీపీ ద్వారక తిరుముల రావుని జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడపా మాణిక్యాలరావు, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు,జిల్లా కార్యదర్శి చట్టాల త్రినాథ్, ఇప్పటం నరసింహారావు, ముమ్మలనేనిసతీష్, యడ్ల వెంకటేశ్వర రావు, చింత శివ,సాయి తదితరులు..




రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్‌తో గురువారం ఢిల్లీలో భేటీ అయిన బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత సురేష్ రెడ్డి, డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర, ఎంపీ బండి పార్థసారథి రెడ్డిలు



ఈటీవీ సంస్థల అధినేత రామోజీరావు సంస్మరణ సభలో పాల్గొన్న మైన్స్, జియాలజీ,ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర

**హైదరాబాద్‌లోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో కుడి భుజానికి సర్జరీ చేయించుకుని కోలుకుంటున్న సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణని గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పరామర్శించారు.**



# ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వడమంటే ప్రజా తీర్పుకు వ్యతిరేకమే

**మా ప్రభుత్వం ప్రజాతీర్పును వ్యతిరేకిస్తుందని నేను అనుకోవడం లేదు**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జాలి వేసి, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హెూదా ఇస్తే ఇవ్వవచ్చు కానీ అది ప్రజా తీర్పుకు వ్యతిరేకమవుతుంది**

**స్పీకర్‌ను ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వమని అడగడం తప్పులేదు కానీ జగన్మోహన్ రెడ్డి రాసిన ఉత్తరంలోని కంటెంట్ మాత్రం పచ్చి అబద్ధం**

**ఉండి శాసనసభ్యులు రఘురామ కృష్ణంరాజు**

**ఉండి,మహానాడు:**

వైకాపా శాసనసభ పక్ష నేత జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హెూదా, క్యాబినెట్ ర్యాంకు కట్టబెట్టడం అంటే ప్రజలిచ్చిన తీర్పును వ్యతిరేకించినట్టు అవుతుందని ఉండి శాసనసభ్యులు రఘురామకృష్ణం రాజు అన్నారు. ప్రజా తీర్పును మా ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని నేను భావించడం లేదని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు జగన్మోహన్ రెడ్డి పై జాలి కలిగి ప్రతిపక్ష నేత హెూదా ఇస్తే ఇవ్వవచ్చు కానీ, అది ప్రజా తీర్పుకు వ్యతిరేకమవుతుందన్నారు.

గురువారం నాడు ఉండి నియోజకవర్గ కేంద్రంలో రఘురామ కృష్ణంరాజు పలు అంశాలపై మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ప్రజలు జగన్మోహన్ రెడ్డికి కావాలనే 11 సీట్లు ఇచ్చారేమోనని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా కూడా జగన్మోహన్ రెడ్డి పనికిరారని భావించి, ఆయన్ని కేవలం ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి ఉంటారని తెలిపారు. గతంలో నేను రచ్చబండ కార్యక్రమంలో ఎన్నోసార్లు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హెూదా కూడా దక్కదని చెప్పాను. 17 అసెంబ్లీ సీట్లు కూడా గెలువ లేవని పేర్కొన్నానని గుర్తు చేశారు.

అసెంబ్లీలో చంద్రబాబు నాయుడును ఉద్దేశించి జగన్మోహన్ రెడ్డి మరో ఐదారు మంది ఎమ్మెల్యేలను లాక్కుంటే ప్రతిపక్ష నేత హెూదా కూడా ఉండదని పేర్కొన్న మాట నిజం కాదా? అని ప్రశ్నించిన రఘురామ కృష్ణంరాజు... ఇదే సందర్భంగా నేను రచ్చబండ కార్యక్రమం లో జగన్మోహన్ రెడ్డికి 17 సీట్లు కూడా రావని, ప్రతిపక్ష నేత హెూదా దక్కదని మాట్లాడిన వీడియో క్లిప్ ను ఒక వ్యక్తి నాకు పంపించారు. నాలుగేళ్ల పాటు రచ్చబండ కార్యక్రమంలో నేను నిరంతరం మాట్లాడాను. దాదాపు 1500 ఎపిసోడ్స్ ఉంటాయి.

పార్టీ శాసనసభాపక్ష నాయకుడు వేరని, ప్రధాన ప్రతిపక్ష నాయకుడు వేరని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నేతగా ఎన్నికైన పి.జనార్దన్ రెడ్డికి అసెంబ్లీలో 10% సభ్యుల సంఖ్యాబలం లేని కారణంగా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు కూడా ఆయన కు ప్రధాన ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వలేదని గుర్తు చేశారు. అసెంబ్లీలో 10% సభ్యుల సంఖ్య బలం లేకపోయినా పదిమంది సభ్యులే ఉన్న ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వాలని జగన్మోహన్ రెడ్డి అడగడం హాస్యాస్పదంగా ఉందన్నారు.

ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వమని అడగడంలో తప్పు లేదు కానీ జగన్మోహన్ రెడ్డి రాసిన ఉత్తరంలోని కంటెంట్ పచ్చి అబద్ధం అన్నారు. ఎవరో రాసిచ్చినంత మాత్రాన జగన్మోహన్ రెడ్డి సరి చూసుకోరా అంటూ నిలదీశారు. ఎప్పుడూ ఎవ్వరు ఇలా చేయలేదని జగన్మోహన్ రెడ్డి పేర్కొనడం సత్యదూరమని తెలిపారు. గతంలో కేంద్రంలో కూడా సంఖ్యాబలం లేని కారణంగా ప్రధాన పార్టీ నాయకులకు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వలేదని గుర్తు చేశారు.

గతంలో ఉపేంద్రకు ప్రతిపక్ష నేత హెూదా ఇచ్చారన్న జగన్మోహన్ రెడ్డి వాదన అసంబద్ధంగా ఉందన్నారు. ఉపేంద్ర అప్పుడు లోక్ సభ సభ్యులు కాదని, రాజ్యసభ సభ్యులను పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి అర్థం లేని ఆలోచనలతో వ్యర్థమైన లేఖను రాశారని విమర్శించారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇవ్వరని నా వ్యక్తిగత అభిప్రాయమని రఘురామకృష్ణంరాజు తెలిపారు.

జగన్మోహన్ రెడ్డి ప్రజా తీర్పును శిరసా వహిస్తారని నేను అనుకోవడం లేదని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి స్థానంలో నేనే ఉండి ఉంటే ఒక్కరోజు కూడా అసెంబ్లీకి గైర్హాజరై ఉండేవానిని కాదని చెప్పారు. రాజకీయాలలో గెలుపు, ఓటమి సహజమని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు, స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వంటి మహానుభావులే ఓటమిపాలయ్యారని గుర్తు చేశారు.

నిజంగా ప్రజలంటే గౌరవం ఉంటే ప్రతిపక్ష నాయకుడి హెూదా ఉన్నా, లేకపోయినా శాసనసభకు హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. ప్రతిపక్ష నేత హెూదా ఉంటే అదనంగా వచ్చేది ఏముంటుందని టీ ఏ, డి ఎ అలవెన్స్, కారు సౌకర్యం మాత్రమేనని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, పార్టీ శాసనసభాపక్ష నాయకుడిగా ప్రభుత్వం మంచి చేస్తే మంచి చేసిందని చెబితే కూడా గౌరవం పెరుగుతుందని జగన్మోహన్ రెడ్డి గుర్తించాలన్నారు.

వై నాట్ 175 అని గొప్పగా చెప్పుకొని... 175 మంది ఉన్న శాసనసభలో ఒక మూలన మూడు వరుసల కుర్చీలకే పరిమితమైతే బాధ ఇలాగే ఉంటుందేమోనని ఆయన ఎద్దేవా చేశారు. ప్రజా జీవితంలో అపజయం, పరాభవాన్ని, పరాజయాన్ని తట్టుకొని జగన్మోహన్ రెడ్డి ముందుకు వస్తే బాగుంటుందన్నారు. ప్రతిపక్ష నేత హెూదా జగన్మోహన్ రెడ్డికి ఇవ్వడం సమంజసం కాదన్న రఘురామ కృష్ణంరాజు, ప్రభుత్వ స్కూళ్ల సమీపంలో ఏర్పాటు చేసిన మద్యం దుకాణాలను తొలగించే విధంగా చర్యలు తీసుకుంటానని ఒక మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

చుట్టూ గోదావరి ఉన్నప్పటికీ తాగడానికి ఉండి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు మంచి నీళ్లు లేని పరిస్థితి నెలకొందని రఘురామకృష్ణంరాజు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికంగా ఆక్వా కల్చర్ అభివృద్ధి చెందడంతో దాని దుష్పరిణామమే ఇదన్నారు. ఆక్వా కల్చర్ వల్ల తాగునీటికి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి నెలకొందన్న ఆయన, దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాగునీటి స్కీం స్టార్ట్ అయినప్పటికీ, మధ్యలోనే ఆగిపోయిందన్నారు.

నేను ఎంపీగా ఎన్నికైన తరువాత నాలుగైదు నెలలలో ఈ తాగునీటి పథకం కొంతమేర కంప్లీట్ అయిందన్నారు. జగన్మోహన్ రెడ్డి నాకు రాష్ట్ర బహిష్కరణ శిక్ష విధించిన తర్వాత ఈ మంచినీటి పథకం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా తయారైంది. ఇప్పుడు తిరిగి ఆ మంచి నీటి పథకాన్ని పునరుద్ధరించే దిశగా చర్యలను ప్రారంభించామని తెలిపారు. మొదటి దశ ఆగస్టు 15వ తేదీ నాటికి పరిమళ మంచినీటి పథకం ద్వారా ఆకివీడు మండలంలోని అన్ని గ్రామాలకు, మిగిలిన మండలంలోని కొన్ని గ్రామాలకు మంచినీటి సరఫరాకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

ఆగస్టు 1వ తేదీ నాటికి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఒకవేళ ఆలస్యం జరిగిన ఆగస్టు 15వ తేదీ నాటికి రెండు మండలాల ప్రజలకు తాగునీటిని అందిస్తామని తెలిపారు. రెండవ దశలో జనవరి ఒకటవ తేదీ నాటికి మిగిలిన 25 నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరాకు చర్యలు చేపడుతామన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 34 నివాస ప్రాంతాలకు, రెండవ దశలో 25 నివాస ప్రాంతాలకు తాగునీటి సరఫరాకు పూర్తి చర్యలను చేపట్టనున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

గత ఐదేళ్లలో డ్రైన్లు, ఇరిగేషన్ కాలువలలో పార మట్టి కూడా తీయలేదని రఘురామకృష్ణం రాజు తెలిపారు. 2019 తరువాత అసలు పట్టించుకోలేదని ఆయన, ఇప్పుడు మా నూతన ప్రభుత్వ సహకారంతో, కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వంటి చక్కటి అధికారులు, ఇతర పరిపాలన సిబ్బంది సహాయం తో ఎక్సలెంట్ టీం వర్క్ ను మొదలు పెట్టామని చెప్పారు.

శాసనసభ్యుడిగా విజయం సాధించిన తర్వాత విజయోత్సవాలను జరుపుకుందామని ఆ ఊరుకు, ఈ ఊరుకు రమ్మని నన్ను పిలిచారు. కానీ నేను ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దా నాలకు సంబంధించిన పనులు ప్రారంభించిన తర్వాతే విజయోత్సవాలను చేసుకుందామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు వెళుతున్నానని తెలిపారు. అందుకే ఇప్పటివరకు నియోజకవర్గంలో విజయోత్సవాల లో పాల్గొనలేదన్నారు.

ఉండి నియోజకవర్గంలో తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు రైతులు చాలామంది సహాయం చేస్తున్నారని తెలిపారు. అనుకున్న దానికంటే ఎక్కువగానే ప్రజలు స్పందిస్తున్నారన్నారు. డ్రైన్, ఇరిగేషన్ కాలువలలో పూడికతీత పనులను ఏకకాలంలోనే 10 ప్రాంతాలలో ప్రారంభించడం జరిగిందన్నారు. రాబోయే 30 రోజుల్లో వర్షాలు పూర్తిస్థాయిలో పడకముందే డ్రైన్, ఇరిగేషన్ కాలువలలో పూడిక తీత పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని డ్రైన్లు, ఇరిగేషన్ కాలువలలో జరుగుతున్న పూడికతీత పనులను నిన్న పరిశీలించిన తర్వాత మెజారిటీ పనులు సకాలంలో పూర్తి చేస్తామన్న విశ్వాసం కలిగిందన్నారు.

నా మిత్రుడు చలసాని అశ్విని దత్ నిర్మించిన కల్కి 2898 చిత్రం సూపర్, డూపర్ హిట్ అని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. తన కెరీర్ లో ఎన్నో గొప్ప చిత్రాలను తీసిన అశ్విని దత్, మరొక గొప్ప సినిమాను నిర్మించారన్నారు. అశ్విని దత్ అల్లుడు నాగ్ అశ్విన్ రూపొందించిన ఈ చిత్రాన్ని ఉదయం నాలుగు గంటల 15 నిమిషాల షో కు చూడడం జరిగిందన్నారు. మన పురాణాలను గౌరవిస్తూ, మహాభారతం లోని ఒక ఘట్టాన్ని ప్రేరణగా తీసుకున్నారని తెలిపారు.

ఉండి డ్రైనేజీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కు నా మిత్రుడు చలసాని అశ్వినిదత్ కల్కి సినిమా సూపర్ డూపర్ హిట్ అయిన సందర్భంగా నేను చేపట్టిన మంచి పనికి తనవంతుగా ఐదు లక్షల ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఉండి నియోజకవర్గ ప్రజల తరపున, నా తరపున ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### స్కూళ్లు, కాలేజీలలో బాలికల కోసం మరుగుదొడ్ల నిర్మాణం

స్కూళ్లు, కాలేజీలలో బాలికల కోసం మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోనున్నట్లు రఘురామ కృష్ణంరాజు తెలిపారు. ఉండి నియోజకవర్గ పరిధిలో డ్రైన్లు, ఇరిగేషన్ కాలువలలో పూడికతీత అనంతరం స్కూళ్లు, కాలేజీలలో బాలికల కోసం టాయిలెట్ల నిర్మాణం పై శ్రద్ధ చూపనున్నట్లు వెల్లడించారు. టాయిలెట్ల పరిశుభ్రతను మాస్టర్లకు అప్ప చెప్పడం కరెక్ట్ కాదన్నారు.

చేవెళ్ల నియోజకవర్గంలో ప్రస్తుత ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అపోలో ట్రస్టు సహకారంతో టాయిలెట్ల పరిశుభ్రతకు కోసం ఒక మంచి కార్యక్రమాన్ని చేపట్టారని, ఆ కార్యక్రమ స్ఫూర్తితో ఒక ఫౌండేషన్ కు పరిశుభ్రత బాధ్యతలను అప్పగించడం, అవసరమైతే ప్రత్యేకంగా ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని రఘురామకృష్ణం రాజు వెల్లడించారు.

### విద్యా వ్యవస్థను సర్వనాశనం చేసిన జగన్మోహన్ రెడ్డి

పాఠశాల విద్యను గత ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి సర్వనాశనం చేశారని రఘురామ కృష్ణంరాజు విమర్శించారు. సక్రమంగా ఉన్న విద్యా విధానాన్ని తన విచిత్రమైన ఆలోచనలతో, వింత ప్రవర్తనతో సర్వనాశనం చేశారన్నారు. టోఫెల్ పరీక్షలను పెడతానని , అది



చేస్తాను... ఇది చేస్తానని చెప్పి విద్యా విధానాన్ని భ్రష్టు పట్టించారన్నారు. ఇంగ్లీష్ భాష అందరికీ అవసరమేనని, అదేదో జగన్మోహన్ రెడ్డి కనిపెట్టినట్లుగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రస్తుతం 600 పాఠశాలలలో కేవలం ఒకే, ఒక విద్యార్థి ఉన్నట్లుగా పత్రికల్లో వార్త చదివానని తెలిపారు. విద్యాలయాలు ఉండాల్సిన చోట ఉండకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ విచ్ఛిన్నంపై గతంలో నేను ఎన్నోసార్లు రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడడం జరిగిందని రఘురామ కృష్ణంరాజు గుర్తు చేశారు.

### తమిళనాడులో పుట్టిన తెలుగులో ప్రమాణ స్వీకారం చేసిన ఎంపీ గోపీనాథ్

తమిళనాడులో స్థిరపడిన తెలుగు కుటుంబంలో జన్మించిన గోపీనాథ్ పార్లమెంటు సభ్యునిగా తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేయడం అద్భుతమని రఘురామ కృష్ణంరాజు కొనియాడారు. గోపీనాథ్ గతంలో ఎమ్మెల్యేగా గెలిచారని, ప్రస్తుతం ఎంపీగా ఎన్నికయ్యారన్నారు. గోపీనాథ్ తో తనకు ఎంతో పరిచయం ఉందని మేమిద్దరం ఎప్పుడూ కలిసినా తెలుగులోనే మాట్లాడుకునే వారమని చెప్పారు. మన ఎంపీలు అన్య భాషలో ప్రమాణ స్వీకారం చేయడం దురదృష్టకరమని పేర్కొన్న ఆయన, పుట్టింది తమిళనాడులో అయినా తన మాతృభాష తెలుగును మర్చిపోకుండా గోపీనాథ్ తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేయడం అభినందనీయం అన్నారు.

ఎంపీగా ఎన్నికైన తర్వాత నేను కూడా తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేయాలని భావించినా , అందరూ ఇంగ్లీషులోనే ప్రమాణ స్వీకారం చేయడంతో నేను కూడా ఇంగ్లీషులోనే ప్రమాణ స్వీకారం చేసినందుకు సిగ్గుపడుతూ, గోపీనాథ్ తెలుగులో ప్రమాణ స్వీకారం చేసినందుకు గర్వపడుతున్నానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు.

### తెలుగు భాషను చంపేసిన జగన్మోహన్ రెడ్డి

తెలుగు భాషను జగన్మోహన్ రెడ్డి చంపేశారని రఘురామ కృష్ణంరాజు అన్నారు. తెలుగు కాకుండా రెండవ భాష సంస్కృతాన్ని ఎంచుకున్న వారికి నూటికి 95 మార్కులు వేస్తున్నారని, పలువురు నా దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. సంస్కృతంలో ఏమి రాయకపోయినా, ఉత్తి తెల్ల పేపరు ఇచ్చినప్పటికీ 95 మార్కులు వేస్తుండడంతో తెలుగును కాదని మార్కుల కోసం విద్యార్థులు సంస్కృతాన్ని, తమ రెండవ భాషగా ఎంచుకుంటున్నట్లు తెలిసిందన్నారు.

తెలుగులో ఎంత రాసిన 60 మార్కులు రావడం కష్టమని, తెలుగులో 60 మార్కులు సాధించలేని వారికి సంస్కృతంలో 90 నుంచి 95 మార్కులు ఎలా వస్తాయని ప్రశ్నించారు. ఈ విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. తెలుగు పేపర్ కూడా సరళంగా ఇచ్చి, విద్యార్థులు తెలుగు భాషను ఎంచుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఒక ఎమ్మెల్యేగా ఇది నా ఒక్క నియోజకవర్గ సమస్య కాకపోయినప్పటికీ, ఎమ్మెల్యేగా రాష్ట్ర పరిధిలోని ఏ అంశం పైననైనా ప్రభుత్వానికి సలహా ఇవ్వవచ్చునని తెలిపారు.

తన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత శాఖ మంత్రుల దృష్టికి తీసుకు వెళ్లడమే కాకుండా అసెంబ్లీలో ప్రస్తావిస్తానని రఘురామ కృష్ణంరాజు తెలిపారు. జగన్మోహన్ రెడ్డిపై అవిశ్రాంతంగా పోరాటం చేస్తున్నప్పుడు ప్రభుత్వం చేసిన తప్పులపై ప్రజల నుంచి వందలాది ఫోన్ కాల్స్ నాకు వచ్చేవి. గతంలో నేను ప్రో యాక్టివ్ గా ఉండి స్పందించడం వల్ల, ఇప్పుడు కూడా నా దృష్టికి అనేకమంది అనేక సమస్యలను తీసుకు వస్తున్నారన్నారు. ఎవరైనా సలహాలు, సూచనలు నాకు ఇవ్వవచ్చునని తెలిపారు. వాటిని అసెంబ్లీలో ప్రస్తావించడమే కాక, సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకు వెళ్తానన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శుక్రవారం 28, జూన్ 2024

## రామోజీ యాదిలో..


































జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ | శుక్రవారం 28, జూన్ 2024

# పవన్ ఉస్తాద్ హిందీవర్షన్ రిలీజ్ డేట్ ఫిక్స్

పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో ప్రారంభం అయిన సినిమా ఉస్తాద్ భగత్ సింగ్. తమిళ సూపర్ స్టార్ విజయ్ నటించిన హిట్ మూవీ తేరి కి ఉస్తాద్ భగత్ సింగ్ రీమేక్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. మైత్రి మూవీ




మేకర్స్ భారీ బడ్జెట్ తో ఈ సినిమా నిర్మాణం మొదలు పెట్టారు. కేవలం మూడు నెలల్లో ముగించి విడుదల చేస్తానంటూ దర్శకుడు హరీష్ శంకర్ చెప్పాడు. కానీ ఆ మూడు నెలల డేట్లను కూడా పవన్ ఇచ్చే పరిస్థితి లేదు. ఇప్పటి వరకు కేవలం పది నుంచి పదిహేను రోజుల షూట్ మాత్రమే పూర్తి అయ్యింది. బ్యాలన్స్ షూట్ ఇంకా చాలా ఉందని సమాచారం అందుతోంది.

పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఏపీ ఉప ముఖ్యమంత్రి, అంతే కాకుండా పలు శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్నాడు. ఈ నేపథ్యంలో ఆయన చేయాల్సిన సినిమాలను పూర్తి చేస్తాడా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. సగానికి పైగా పూర్తి అయిన సినిమాలకు ఏదో ఒక విధంగా డేట్లు ఇస్తాడనే టాక్ వినిపిస్తుంది. తేరి సినిమా తెలుగు రీమేక్ పరిస్థితి ఉందా? లేదా? అన్నట్టుగా ఉంటే, హిందీ రీమేక్ మాత్రం రెడీ అవుతోంది. వరుణ్ ధావన్ హీరోగా కీర్తి సురేష్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ రీమేక్ కు 'బేబీ జాన్' అనే టైటిల్ ను ఖరారు చేయడం జరిగింది. ఒరిజినల్ వర్షన్ దర్శకుడు అట్లీ హిందీలో రీమేక్ ను నిర్మిస్తూ ఉంటే, కలీస్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా బేబీ జాన్ సినిమాను ఇదే ఏడాది డిసెంబర్ 25న విడుదల చేయబోతున్నట్లుగా ప్రకటించారు.




# "గ్యాంగ్ స్టర్" మూవీ టీజర్ లాంచ్

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్ లో రవి, నరసింహా సమర్పణలో ఈ చిత్రానికి కొరియోగ్రఫీ, ఎడిటింగ్, ఫైట్స్ అందించడమే కాదు నిర్మిస్తూ దర్శకత్వం వహించారు చంద్రశేఖర్ రాథోడ్. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న గ్యాంగ్ స్టర్ సినిమా ఆగస్టులో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

తాజాగా ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమాన్ని హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ – సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్‌లో డీఎఫ్ టీ కోర్స్ చేశాను. కొన్ని షార్ట్ ఫిలింస్ చేసిన తర్వాత నాలుగేళ్ల కిందట ఈ మూవీ స్టోరీ డెవలప్ చేశాం. ఆ తర్వాత ఒక్కొక్కటిగా వర్క్ చేసుకుంటూ వచ్చాం. మనం ఏదైనా బలంగా అనుకుంటే జరిగి తీరుతుంది అనేందుకు గ్యాంగ్‌స్టర్ సినిమా ఎగ్జాంపుల్. మాకు ఫిలిం మేకింగ్ లో ఎన్నో ఇబ్బందులు వచ్చేవి. అయితే ఎలాగోలా, ఎవరో ఒకరి ద్వారా అవి సాల్వ్ అయ్యేవి. ఈ రోజు మా ఈవెంట్‌కు ఇంతమంది పెద్దలు వచ్చి బ్లెస్ చేయడం కూడా నేను ఎక్స్ పెక్ట్ చేయలేదు. సినిమా టైటిల్స్ లో నాలుగైదు పేర్లు నావే ఉండాలని నేను అనుకోలేదు. డబ్బులు లేక ఫైట్స్, ఎడిటింగ్, కొరియోగ్రఫీ నేనే చేసుకున్నా. గ్యాంగ్ స్టర్ సినిమా టీజర్ ను విజయేంద్రప్రసాద్ గారికి చూపించాను.

ఆయన హగ్ చేసుకుని టీజర్ బాగుందంటూ ఆశీర్వదించారు. త్వరలోనే మీ ముందుకు మా గ్యాంగ్ స్టర్ సినిమాను తీసుకు రాబోతున్నాం. కల్కితో పాటు మా మూవీ టీజర్ కొన్ని థియేటర్స్ లో ప్లే చేస్తున్నాం. కల్కి మూవీ వెయ్యి కోట్ల వసూళు సాధించాలి అన్నారు.

# 'సంబరాల ఏటి గట్టు' మధ్య సాయి ధరమ్‌తేజ్

మెగా హీరో సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష సినిమాతో చివరిగా సాలీడబ్ బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నారు. ఆ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్‌తో కలిసి బ్రో సినిమాలో నటించారు. ఈ సినిమా ఏవరేజ్ టాక్ తెచ్చుకుంది. తరువాత సంపత్ నంది దర్శకత్వంలో గంజా శంకర్ అనే సినిమాని ఎనౌన్స్ చేశారు. అయితే మూవీ బడ్జెట్‌తో పాటు ఇతర కారణాల వలన క్యాన్సిల్ అయినట్లు తెలుస్తోంది. టైటిల్ పైన కూడా అభ్యంతరాలు వచ్చాయి. దీంతో కొంత గ్యాప్ తీసుకొని హనుమాన్ మూవీ ప్రొడ్యూసర్ నిరంజన్ రెడ్డి నిర్మాణంలో కొత్త సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. రోహిత్ కేపీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రస్తుతం మూవీకి సంబంధించిన ప్రీప్రొడక్షన్ వర్క్ జరుగుతోందని తెలుస్తోంది. ఐశ్వర్య లక్ష్మి ఈ సినిమాలో తేజ్ కి జోడీగా కనిపించబోతోందంట. భారీ బడ్జెట్ తోనే మూవీ తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ మూవీ ఉండబోతోందంట. ఈ సినిమాకి ఇంటరెస్టింగ్ టైటిల్ ని చిత్ర యూనిట్ కన్ఫర్మ్ చేసినట్లు తెలుస్తోంది. 'సంబరాల ఏటిగట్టు' అనే టైటిల్ ని ఖరారు చేసారంట. ఈ టైటిల్ ఫ్యామిలీ ఆడియన్స్ కి కనెక్ట్ అయ్యే విధంగా ఉందనే మాట వినిపిస్తోంది. అలాగే విలేజ్ బ్యాక్ డ్రాప్ లో కథ ఉండబోతోందని టైటిల్ బట్టి అర్ధమవుతోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన పూర్తి వివరాలు బయటకొచ్చే అవకాశం ఉందంట. ఈ మధ్యకాలంలో అందరూ పీరియాడిక్ డ్రామాలు ఎక్కువగా టచ్ చేస్తున్నారు. అలాగే తేజ్ కూడా విరూపాక్ష సినిమాలో ఇంచుమించు పీరియాడికల్ ఫిక్షన్ జోనర్ లోనే చేసి సక్సెస్ అందుకున్నాడు.



సంబరాల ఏటిగట్టు కూడా అదే తరహాలో ఉంటుందంట. అలాగే యాక్షన్ పార్ట్ కి ఈ సినిమాలో ప్రాధాన్యత ఉంటుందనే మాట వినిపిస్తోంది. సినిమాలో యాక్షన్ ఎపిసోడ్స్ కోసం పెద్ద సెట్ కూడా వేశారంట.



# షూటింగ్ లొకేషన్‌లో బిగ్ బాస్ అమర్ దీప్‌కు సన్మానం

ఎమ్ 3 మీడియా మరియు మహా మూవీస్ పతాకంపై మాల్యాద్రి రెడ్డి దర్శకత్వంలో బిగ్ బాస్ ఫేమ్ అమర్ దీప్ చౌదరి మరియు సుప్రియ సురేఖావాణి హీరో హీరోయిన్‌గా నటిస్తున్న చిత్రానికి మహేంద్ర నాథ్ కూండ్ల నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. అయితే స్టార్ మా లో నిర్వహించిన నీతోనే డాన్స్ షోలో అమర్ దీప్ చౌదరి మరియు తన భార్య తేజు విజేతగా నిలిచారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర యూనిట్ షూటింగ్ మధ్యలో కేక్‌ని కట్ చేసి హీరో అమర్ డీప్ ని సన్మానించారు. ఈ సందర్భంగా అమర్ దీప్ చౌదరి మాట్లాడుతూ "నేను స్టార్ మాలో నిర్వహించిన నీతోనే డాన్స్ షోలో నేను నా భార్య విజేతగా నిలవటం చాలా సంతోషంగా ఉంది. నన్ను గెలిపించిన తెలుగు ప్రేక్షకులకి మరియు స్టార్ మా కి నా కృతజ్ఞతలు. మా సినిమా షూటింగ్ జరుగుతుంది. త్వరలోనే మరిన్ని విషయాలతో మీ ముందుకు వస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత మహేంద్ర నాథ్ కూండ్ల , డైరెక్టర్ మాల్యాద్రి రెడ్డి, హీరోయిన్ సుప్రీత తదితరులు పాల్గొన్నారు.


# క్రేజీ క్రేజీగా నేషనల్ క్రష్ డ్యాన్స్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ రష్మిక మందన్నా తన అభిమానులతో సోషల్ మీడియాలో ఎప్పుడూ సరదాగా ఉండేందుకు ఇష్టపడుతుంది. పాన్-ఇండియా స్టార్ గా ఎదిగినా కూడా ఆమె తరచుగా ఫన్నీ పోస్ట్ లతో వార్తల్లో నిలుస్తుంది. తాజాగా పుష్ప ఫేం రష్మిక తన ఇన్స్టాగ్రామ్ లో ఒక సరదా వీడియోను షేర్ చేసి అభిమానులను ఆకట్టుకుంది. ఆ వీడియో కాస్త సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. ఆ వీడియోలో రష్మిక యానిమాల్ సినిమాలోని మోస్ట్ ట్రెండింగ్ 'జమాల్ కుడు' అనే పాటకు డ్యాన్స్ చేస్తూ, తలపై కొబ్బరికాయను బ్యాలెన్స్ చేస్తూ కనిపిస్తుంది. ఈ ఫన్నీ వీడియోను షేర్ చేస్తూ రష్మిక "నిద్ర లేని రాత్రి తర్వాత నా ఆటుపోట్లను బ్యాలెన్స్ చేసుకునే మార్గాలు" అంటూ సరదా ఎమోజీలను జత చేసింది. అలాగే, "తమకసరదాగా ఉండేందుకు విభిన్న సవాళ్ళను ముందుకు తెచ్చుకోండి" అంటూ స్మైలీ ఎమోజీతో క్యాప్షన్ జత చేసింది. రష్మిక అభిమానులు ఆమె ప్రత్యేక ప్రతిభను మెచ్చుకుంటూ, కామెంట్స్ లో ప్రేమను వెల్లబోసారు. ఒక అభిమాని వావ్ అని కామెంట్ చేయగా, మరొకరు ఆమె సింప్లిసిటీ ని గుర్తు చేస్తూ, "ఈగో లేని నటి" అని లవ్లీ కామెంట్ అందించాడు. కొందరు ఆమెను "క్రష్మిక" అని ప్రేమగా పిలిస్తే, మరికొందరు "నేషనల్ క్రష్ కు ఇలాంటివి చేయడం చాలా సులభం" అంటూ ప్రశంసించారు. రష్మిక సినిమా కెరీర్ విషయానికి వస్తే.. గత కొంతకాలంగా ఆమె ఎలాంటి సినిమా చేసినా కూడా బాక్సాఫీస్ వద్ద సాలీడ్ రిజల్ట్ ను అందుకుంటున్నాయి. రాబోయే ప్రాజెక్టులలో 'ది గర్ల్‌ఫ్రెండ్', 'పుష్ప 2', మరియు 'సికందర్' సినిమాలు ఉన్నాయి. 'ది గర్ల్‌ఫ్రెండ్' అనేది రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న తెలుగు రొమాంటిక్ డ్రామా, ఇందులో రష్మిక మందన్నా, దీక్షిత్ శెట్టి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



## స్పై థ్రిల్లర్‌లో ఆషికా

2024 లో గ్రాండ్ సక్సెస్ తో ఎంట్రీ ఇచ్చింది కన్నడ బ్యూటీ ఆషీకా రంగనాథ్. అమ్మడికి ఏడాది ఆరంభం లోనే 'నా సామి రంగ' రూపంలో మంచి కమర్శియల్ సక్సెస్ దక్కిన సంగతి తెలిసిందే. అప్పటికే 'అమిగోస్' తో బ్యూటీ ఫుల్ గాళ్ల్ గా మంచి ఇమేజ్ సంపాదించుకున్న కన్నడ బ్యూటీకి రెండవ సినిమా విజయం మంచి బూస్టింగ్ లా కలిసొచ్చింది. దీంతో ఏకంగా మెగాస్టార్ చిరంజీవి సినిమాకే ప్రమోట్ అయింది. ఆయన హీరోగా నటిస్తోన్న 'విశ్వంభర'లో ఛాన్స్ అందుకుంది. 'సామిరంగ' విజయం చూసే చిరు కూడా అవకాశం కల్పించారు. చిరు-నాగ్ ల స్నేహం కూడా ఇక్కడ కన్నడ బ్యూటీకి కలిసొచ్చిన అంశం. ఇవిగాక శాండిల్ వుడ్ లోనూ కొన్ని సినిమాలు చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమ్మడు ఓ కోలీవుడ్ హిట్ సినిమా సీక్వెల్ లో భాగమైంది. కార్తీ సరసన సర్దార్ -2లో నాయికగా ఎంపిక చేసారు. ఇంతవరకూ అమ్మడికి స్పై యాక్షన్ థ్రిల్లర్ లో నటించే ఛాన్స్ రాలేదు. కమర్శియల్ చిత్రాల్లోనే నటిం చింది. తొలిసారి యాక్షన్ స్కోప్ ఉన్న చిత్రంలో ఛాన్స్ రావడంతో అమ్మడి ఆనందానికి అవధుల్లేవ్. నటిగా ఆమెలో కొత్త కోణాన్ని బయటకు తెచ్చే సినిమా అవుతుందని చెప్పొచ్చు. హీరోల సరసన రొమాంటిక్ పాత్రలకు పక్కా హీరోయిన్ అనే ఇమేజ్ ఆషికా పై ఉంది. నేచురల్ పెర్ఫార్మర్ గానూ పేరుంది. కానీ యాక్షన్ చిత్రాలకు ఈ రెండు పనికిరావు.



Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144